నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1 యాదాద్రిభువనగిరి
ఆదివారం 30 జులై 2023

ప్రజాదర్బార్‌కు వినతులు

ఆలేరుటౌన్: ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు పలు వినతులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తెలిపారు.శనివారం ఆమె అర్జీలను స్వీకరించి మాట్లాడారు.ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామ పరిధి పెద్ద తండా, ఆలేరు మండలంలోని కొలంపాక గ్రామపంచాయతీ, ఆమ్లెట్ రాజానగరం, గుండ్లగూడెం గ్రామపంచాయతీ శివలాల్‌తండా, మోటకొండూరు మండలం మాటూరు గ్రామపంచాయతీ, పెదబావి చాకంపల్లి గ్రామాలకు ప్రత్యేక పంచాయతీలు కావాలని కోరుతూ వినతిపత్రాలు అందాయని తెలిపారు. 15 దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరిశంకరయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, గ్రంథాలయాల డైరెక్టర్ బాలస్వామి పాల్గొన్నారు.

ఇమాంహుస్సేన్‌కు రక్తర్పణం

భువనగిరి : భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో మొహర్రం 10వ రోజు ఆషురా పురస్కరించుకొని భువనగిరిలో మాతం ప్రదర్శన నిర్వహించారు.శనివారం మధ్యాహ్నం 2గంటలకు జంపఖానగూడెంలోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లాలోని బీబీకా అలావా వరకు, రాత్రి హైదరాబాద్ చౌరస్తా నుంచి దర్గా కమాన్ ఇమాంఖాసీం పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన చేపట్టారు.త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం పదో రోజూ అషురాను పురస్కరించుకొని మాతం, విషాధగీతాలు ఆలపిస్తూ ఈ ప్రదర్శన కొనసాగింది.ఈ కార్యక్రమాలలో శియా ముస్లిం సంఘం అధ్యక్షుడు సయ్యద్ రజాహుస్సేన్, ప్రధాన కార్యదర్శి కల్బె హుస్సేన్, లాయక్‌అలీ, మహెది హుస్సేన్, అన్వర్ అలీ ఆలిజాన్, రషీద్, తఖీ హుస్సేన్, సజ్జా ద్‌అస్గార్, సయ్యద్ అద్నాన్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌ను సందర్శించిన కలెక్టర్

- నవ్వుతూనే సిబ్బందిపై ప్రశ్నల వర్షం.. తప్పని తడబాటు
- రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ శనివారం ఆకస్మిక తనికి చేశారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా జీజీహెచ్‌ను సందర్శించారు. సుమారు గంటకు పైగా అక్కడే ఉన్నారు. ఆసుపత్రి వార్డులను సందర్శించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డ్, ఎంసీహెచ్, పీడియాట్రిక్ వార్డ్, మేల్ మేడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, పోలియోటివ్ కేర్ యూనిట్, ఆపరేషన్ థియేటర్‌ను సందర్శించి రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో కలిసి కలయ తిరిగిన జిల్లా కలెక్టర్ నవ్వుతూనే వైద్యులు, సంబంధిత సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారు. వార్డులలో సంబంధిత వైద్యులు లేకపోవడం, ఇరువురు రోగులు బయటి నుండి మందులు విక్రయించినట్లు పేర్కొనడంపై, డెలివరీల సంఖ్య తక్కువగా నమోదు కావడం, ఇలా పలు విధాలుగా వైద్య సిబ్బందిని ప్రశ్నించగా వారి నోటి వెంట సరైన సమాధాన రాకపోవడం, తడబాటు పడడం గమనార్హం. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చునాయక్ ఎప్పటి లాగానే మౌనరాగాన్ని వీడలేదు. డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి మాత్రమే జిల్లా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు కొంత సమాధానాన్ని చెప్పగలిగారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి..

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సూచించారు. మందులు ఇస్తున్నారా, ఎన్ని రోజులు నుండి ఉన్నారు.. అంటూ రోగులతో మాట్లాడారు. పోలియెటివ్ కేర్ యూనిట్‌లో డాక్టర్ ఎవరు చూస్తున్నారు. రోగులకు అందు బాటులో ఉండాలి. రోగులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తు వైద్య చికిత్స అందించాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. జిల్లాలో ఎంత మంది క్యాన్సర్ రోగులు ఉన్నారు... ఎంత మందికి చికిత్స అందిస్తున్నారని డాక్టర్‌లను అడిగారు. ఎంసీహెచ్ వార్డ్ ప్రసూతి గదులు, అంటి నాటల్ పరీక్ష గది,లేబర్ రూంలు, ఆపరేషన్ థియేటర్ పరిశీలించి ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి తెలుసుకున్నారు. మేలో 601, జూన్ నెలలో 534 డెలివరీలు జరిగాయని డాక్టర్‌లు తెలిపారు. డెలివరీ సంఖ్య వెయ్యికి పెంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాత్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్యులు లేకపోవడం పట్ల అసహనం..

ఒకటి రెండు వార్డుల్లో సంబంధిత వైద్యులు లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పేషెంట్‌కి ఏమైనా అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ఈ సందర్భంగా సూపరింటెండెంట్‌ను ప్రశ్నించారు. ఇప్పటికైనా ఏ వార్డుకు సంబంధించిన వైద్యులు ఆ వార్డులలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, డయాలసిస్ కేంద్రంలో నెప్రాలజిస్ట్‌ను ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్‌కు సూచించారు.

చీటీ బయటకి ఎందుకు వెళ్తుంది..?

వార్డులలో సంబంధిత వైద్యులు లేకపోవడంతో అక్కడ ఉన్న ఇన్‌చార్జిలతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రోగులకు మందులు ఎవరు రాస్తున్నారు? చీటీలు బయటికి పంపి బయట నుండి మందులను ఎందుకు తెప్పిస్తున్నారని ప్రశ్నించారు.

గదుల తాళాలు తీయించి..?

జనరల్ వార్డు పక్కనే తాళం వేసి ఉన్న రెండు గదులను సిబ్బందితో తెరిపించారు. నిరుపయోగంగా ఎందుకు ఉన్నాయని సిబ్బందిని ప్రశ్నించారు. స్టాఫ్ రూమ్‌గా ఉపయోగిస్తున్నామని సిబ్బంది చెప్పడంతో ఉపయోగంలోకి తేవాలని సూచించారు.



సుగుణమ్మకు నివాళులర్పించిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో అశోక్ నగర్ ప్రాంత రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరాముల సుగుణమ్మ శనివారం మృతి చెందారు. మృతదేహాన్నీ మాజీ శాసనసభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. సుగుణమ్మ మిర్యాలగూడ ప్రాంతంలో ఎర్రాలపాడు, కాల్వపల్లి, యాదగిరిపల్లి, ఉట్లపల్లి తదిత గ్రామాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసే ఎంతో మందిని ఉన్నత స్థాయిలో నిలవడానికి తోడ్పాటు అందించిందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నోసార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డులు పొందారని గుర్తు చేవారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, వాస సంపత్, శ్రీరాములు, సుకుమార్ శ్రీరాముల, సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.



ఏసిరెడ్డి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,జనగామ మాజీ శాసనసభ్యుడు ఏసిరెడ్డి నేటి తరానికి ఆదర్శమని గుండ్లగూడెం గ్రామ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో జరిగిన ఏసిరెడ్డి 32వ వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ జూకంటి పౌలు అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యాయుడు కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య వక్తగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసిరెడ్డి బాల్యదశ నుంచే అభ్యుదయ దృక్పథంతో నిరంకుశ నిజాం పాలనను వ్యతిరేకిస్తూ భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన యోధులన్నారు.రజాకార్ల దౌర్జన్యాలకు ఎదిరించి ఈ ప్రాంతంలో ఒక చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.జనగామ శాసనసభ్యులుగా పనిచేసిన కాలంలోనూ ఆదర్శ జీవితాన్నే గడిపారన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీతకార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య,పాలసంఘం చైర్మెన్ మైదం రంగయ్య,వ్యవసాయ కార్మికసంఘం ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు దూసరి మురళి,చిలుక శ్రీనివాస్,గజ్జల మధుసూదన్‌రెడ్డి,మిట్ట లలిత,ఆలేటి నాగరాజు,బింగి నరేష్,గ్యార ప్రభాకర్,ముద్దపాక ఏలియా,బస్వాపురం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ క్రీడాకారుడు భానుప్రకాష్‌కు ఘనసత్కారం

ఆలేరుటౌన్ : ఇటీవల బంగ్లాదేశ్ డాకాలో జరిగిన టార్గెట్ బాల్ అంతర్జాతీయ క్రీడలలో తెలంగాణకు క్రీడాకారుడు, ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యుడు భానుప్రకాష్ భారత జట్టు తరపున క్రీడా పోటీలలో పాల్గొని టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ బంగ్లాదేశ్‌తో ఆడడం క్రీడలలో పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు వెండి పతకం సాధించి దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించి నందుకుగాను ఆలేర్ పట్టణంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో, రాష్ట్ర ప్రభుత్వ వి ,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత నివాసంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి భానుప్రకాష్‌ను శాలువాతో సన్మానించారు.పూల బొకే అందజేసి అబినందించారు.ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ చైర్మెన్ వస్పర్ శంకరయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, మదర్ డెయిరీ చైర్మెన్ శ్రీకర్‌రెడ్డి, మోటకొండూర్ వైస్‌ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఆర్టీఏ సభ్యుడు పంతం కృష్ణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్టా మల్లేశం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోటగిరి పాండరి, మార్కెట్ డైరెక్టర్లు,పత్తి వెంకటేష్,కోరకొప్పుల కృష్ణయ్య,కుండే సంపత్,గ్రంథాలయ డైరెక్టర్ బాలస్వామి, దయ్యాల సంపత్, బోడ మహేష్, బెదరకోట దుర్గేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా 24 వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో, పరిసరాల పరిశుభ్రత లోపంతో , డెంగ్యూ మలేరియా ఇతర వ్యాధులు చే ప్రమాదం పొంచి ఉందన్నారు.వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందన్నారు.పాలక సంఘం అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.వాతావరణ మార్పుల వల్ల, సీజనల్ వ్యాధుల వారణకు చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరప్రాం తాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంటి పరిసరాల పరిశుభ్రత కొరకు ఒక గంట సమయం కేటాయించాలని ప్రజలకు పిలుపునిస్తోందని, ఇంటి చుట్టూ ఉండే చెత్తాచెదారం, ఇంటి పాత సామగ్రి, కూలర్లు, కొబ్బరి చిప్పలు, గోళాలలో నీటి నిలువ ఉండడంతో, వర్షం నీరు తోడై, దోమల సంతతి పెరిగేందుకు లార్వా ఉత్పత్తితో డెంగ్యూ, మలేరియా, విషపూరితమైన దోమల ఉత్పత్తి చెందుతాయని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రజలు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు.ఆలేరు యాదగిరిగుట్ట పురపాలక సంఘం వార్డులలో దోమల నివారణ కోసం ఫాగింగ్,దోమలనివారణ మందు పిచికారీ చేపట్టాలన్నారు.పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలు పరిసరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇలా బయట చెత్త జమ కాకుండా చూసుకోవాలని కోరారు.వరుసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, కలరా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.



చిన్నేరువాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనాజిపురం , బీబీనగర్ మండలంలోని రావిపహాడ్ గ్రామాల మధ్య ఉన్న చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.శనివారం భువనగిరి మండలపరిధిలోని అనాజీపురంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనాజిపురం, రాయిపహాడ్ గ్రామాల మధ్యన ఉన్న చిన్నేరువాగును ఆయన పరిశీలించి మాట్లాడారు.చిన్నేరువాగు కాల్వ దాటి రావిపహాడ్ గ్రామంతో పాటు 10 గ్రామాలు, తండాల ప్రజలు తమ అవసరాలు రీత్యా రోజు అనాజిపురం,భువనగిరి జిల్లాకేంద్రానికి చదువుల కోసం విద్యార్థులు, రైతులు తమ పొలాల దగ్గరికి వెళ్లడం, కార్మికులు వివిధ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకోవడానికి రోజు ఈ రోడ్డు నుండే ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. చిన్న వర్షం పడినా శామీర్‌పేట చెరువు నుండి నీళ్లు వచ్చి వడపర్తి కత్వ నిండి బీబీనగర్,మోద్దుంపల్లి కాల్వ ద్వారా వచ్చిన నీళ్ళు ఈ రెండు గ్రామాల రాకపోకలు 30 రోజుల నుండి 50 రోజుల దాకా నిలిచిపోతాయన్నారు.రైతులు తమ పొలాల దగ్గరికి పోవాలన్నా, విద్యార్థులు స్కూళ్లకు,కాలేజీలకు వెళ్లాలన్నా, కార్మికులు పనులకు పోవాలంటే 30 కిలోమీటర్లకు పైగా తిరిగి రావాల్సి వస్తుందన్నారు.అనేకమంది ప్రయాణికులు గతంలో కాలువ లోతు, నీటివేగం తెలవక అనేక మంది కాలువ దాటుతూ ప్రాణాలు కోల్పోయారన్నారు.వర్షాలు పడ్డప్పుడు కాలువ వచ్చినప్పుడు జిల్లా అధికారులు, స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు వచ్చి చూసి బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఇప్పటికీ20, 25 ఏండ్లవుతుందన్నారు. కానీ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదన లు మాత్రం నేటికీ ప్రకటించలేదని విమర్శించారు.ఇప్పటికైనా మాటలు మాని ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడడానికి వాళ్ల రవాణా సౌకర్యం మెరుగుపరచడానికి వెంటనే చిన్నూరు వాగుపైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టని పక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండలకార్యదర్శివర్గసభ్యులు ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశం, ముచ్చపతి బాలయ్య, పాల సంఘం మాజీ చైర్మెన్ గంగనబోయిన పాండు, ఎస్‌ఎంసీ మాజీ చైర్మెన్ కడారి కృష్ణ, సభ్యులు బొల్లపల్లి పరమేష్, వెంకటస్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాల విద్య సంక్షోభంలో ఉంది

- ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణలో పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేకపోవడం, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్ల కొరత వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభానికి దారితీసిందన్నారు. కోర్టు కేసు కారణంగా ఆరు నెలలుగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఆగిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రానున్న ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని కనీసం పదోన్నతులనైనా వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మొదటి పీఆర్సీలో 22 నెలల మానిటరీ బెనిఫిట్‌ను నష్టపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ, కనీసం 1 జూలై 2023 నుంచైనా రెండవ పీఆర్సీ అమలు చేస్తూ, ఐఆర్ అమలు చేయాలని, తక్షణమే పిఆర్సి కమిటీ వేసి వీలైనంత తొందరగా కమిటీ నివేదికను తెప్పించి, అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్ డీఏలు, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఆయా యజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బేసిక్ పే డిమాండ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను తక్షణమే చేపట్టాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ వర్తింపజేయాలని, రాష్ట్రంలో సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల తాయిలంగా తీసుకొచ్చిన పండిట్, పిఈటి ల అప్‌గ్రేడేషన్‌లో న్యాయ వివాదాలని పరిష్కారం చేసి వెంటనే అప్‌గ్రేడెడ్ పోస్టులలో పండితులకు, పిఈటీలకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, టీఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు,పెరుమాళ్ల వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆర్టీసీలో గుర్తింపుసంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, గుట్ట డిపో బస్టాండ్‌ను యథావిధిగా ఉన్న చోటనే కొనసాగించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాజిరెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు- ఆర్టీసీ, కార్మికుల పరిస్థితి అనే అంశంపై సీపీఐ యాదగిరిగుట్ట కార్యాలయం అవరణలో సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 ఏండ్లు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా 21 రోజులు ప్రభుత్వం ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్టీసీ గురించి గానీ, ఆర్టీసీ అభివృద్ధి గురించి, కార్మికుల గురించి గానీ ఒక్క మాట మాట్లాడలేదన్నారు.ఆర్టీసీలో 56వేల 440 ఉద్యోగులు పనిచేస్తున్నారని,దాదాపుగా పదివేల 581 గ్రామాలలో బస్సు సౌకర్యాలు ఉన్నాయని ఈ రాష్ట్రంలో 9233 బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీకే ప్రభుత్వం 3400 కోట్ల అప్పుగా ఉన్నదన్నారు.ఈ విధంగా ఉంటే సంస్థ ఎట్లా నడుస్తుందని ప్రశ్నించారు.ఆర్టీసీని రక్షించుకోవాలంటే అన్ని పక్షాల పార్టీల నాయకులు ప్రజలు కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాడి ఆర్టీసీని కాపాడుకుందామన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ యాదగిరిగుట్ట బస్సు డిపో మరియు బస్టాండ్‌ను ఇక్కడ నుండి తరలించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు.ఇప్పుడున్న చోటనే యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్దన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, కాళ్ళెం కృష్ణ, చెక్క వెంకటేష్,సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగునర్సింహ, మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, సీనియర్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంధారపు భిక్షపతి, గణేష్, ఎంప్లాయీస్ యూనియన్ యాదగిరిగుట్ట డిపో సెక్రెటరీ జగదీష్, కురిమిద్ద మల్లయ్య, ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి పెరబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు దాసరి లక్ష్మయ్య, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు అరేపుష్ప, మూనుకుంట్ల నర్సమ్మ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాటల ప్రభాకర్‌రెడ్డి కోరారు.పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రయివేట్‌లిమిటెడ్ 47వ సర్వసభ్య సమావేశం స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఆ బ్యాంకు చైర్మెన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలో బ్యాంకు ఎంతో అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. 1.03.2023 నాటికి వాటాధనం రూ. 5.94 కోట్లు, డిపాజిట్లు రూ.172.09 కోట్లు ఉన్నాయన్నారు.మంజూరు చేసిన అప్పులు రూ.109.71 కోట్లు అన్నారు. బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ స్థాపించిన ప్రథమసంవత్సరం నుండి ఇప్పటివరకు 18 ఏండ్ల నుండి బ్యాంకు నెట్, ఎన్‌పీఏ జీరో శాతం కలదన్నారు.బ్యాంకు 2022-2023 ఆర్థిక సంవత్సరానికి రూ.317.13 లక్షల లాభం ఆర్జించిందన్నారు.వాటాదారులకు 16 శాతం డిపాజిట్లు చెల్లించినట్లు తెలిపారు.బ్యాంకు అందిస్తున్న ఏటీఎం, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్‌లో పాటు బ్యాంకు అందిస్తున్న పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, జీజేపీఏ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్లను ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని కోరారు.అతి త్వరలో ఎల్బీనగర్, హయత్‌నగర్‌లో బ్యాంకు ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బాత్కక లింగస్వామి,బ్యాంకు వైస్‌చైర్మెన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిక్కకృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టుభాస్కర్,బోర్డు ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు నూతలపాటి కిషోర్, బ్యాంకు మాజీ చైర్మెన్లు కర్నాటి పాండు, చిట్టిపోలు శ్రీనివాస్, తెలంగాణ సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఇ.ఎల్లారెడ్డి, టైంఅండ్ డై అధ్యక్షులు తడక రమేష్, సిద్దగోని రంగయ్యగౌడ్, కౌన్సిలర్ కర్నాటి రవీందర్, గుండుమధు,బోగ సిద్దిరాములు, కొండ శంకరయ్య, కుడికాల బాలనర్సింహ, సీత శ్రీరాములు, తిరందాసు ధనంజయ, బ్యాంకు వివిధ శాఖల మేనేజర్లు, సిబ్బంది, వాటాదారులు,ఖాతాదారులు పాల్గొన్నారు.



ఘనంగా ఫీర్ల పండుగ

నవతెలంగాణ-బొమ్మలరామారం

కులమతాలకతీతంగా నిర్వహించుకునే పీర్ల పండుగను మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు ఫీర్లకు దట్టీలు,కుడకలు, బెల్లం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎండిసలీం, కొకొండ శ్రీనివాస్‌రెడ్డి, చీర్ల సురేష్, మొలుగుబాబు, గోవర్ధన్‌రెడ్డి, రమేష్, శివయ్య రామకృష్ణ, ఫకీర్ నర్సింహ, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీ పరీక్షలు వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు, రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించినందున ముందుగా కమ్యూనికేట్ చేసిన అన్ని థియరీ పరీక్షలు, ప్రాజెక్ట్ వైవాస్ రద్దు చేస్తున్నట్టు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిరియాల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వాయిదా వేయబడుతున్న పీజీ థియరీ పరీక్షలు ఆగస్టు 2 నుండి పూర్తిగా కొత్త సవరించిన టైమ్‌టేబుల్‌లతో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అన్ని థియరీ పరీక్షలలో పీజీ ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఐపీసీ ఐఎంబిఏ, ఎంఈడి, బీపీఈడి, డిపి ఈడి, పరీక్షలు ఉంటాయని విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ సవరించిన షెడ్యూల్‌లు ఒకటి లేదా రెండు రోజుల్లో ప్రకటించబడతాయని, విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు.



'గొల్లకురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

నవతెలంగాణ-చండూర్



యాదవ, కురుమల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అన్నారు. శనివారం గట్టుప్పల మండలంలోని శేరిగూడెంలోని మద్దివారిగూడెం గ్రామలకు మంజూరైన 24యూనిట్ల గొర్రెలను శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణ, సర్పంచ్ పనికర్ల పద్మ వెంకన్న, లబ్ధిదారులు మల్లేశం, అండాలు, మారయ్య, జ్యోతి, పనికర్ల నర్సింహా, పనికర్ల రాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు పేద ప్రజలకు చేరువకావాలి

- వైద్యారోగ్యశాఖపై సమీక్షించిన కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా వైద్యారోగ్య శాఖ ద్వారా వైద్య సేవలు పేద ప్రజలకు చేరువకావాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. వైద్యశాఖ డాక్టర్‌లు, ప్రోగ్రాం అధికారులు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆయన ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్‌లతో ఆ శాఖ పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సబ్ సెంటర్ భావనాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 257 సబ్ సెంటర్‌లు ఉన్నాయని, 52 ప్రభుత్వ భవనాలలో, 205 ప్రయివేట్ భవనాలలో పని చేస్తున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి వివరించారు.164 సబ్ సెంటర్ భవనాలు నిర్మాణంకు మంజూరు చేయగా 24 తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టగా 7 పూర్తి అయినట్లు వైద్య అధికారులు వివరించారు. మిగతా సబ్ సెంటర్ భవనాల నిర్మాణం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టినట్లు, పనులు ప్రగతిలో నున్నట్లు అధికారులు వివరించారు. సబ్ సెంటర్ భవనాల నిర్మాణాలను మానిటర్ చేయుటకు నోడల్ అధికారిని నియమించాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఏరియా ఆస్పత్రిలో సీమాంక్ సెంటర్‌లలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్‌లను వారం రోజుల్లో నియమించాలని, డెలివరీలను పెంచాలన్నారు.ఆశా, ఏఎన్‌ఎంలు అంగన్ వాడి సెంటర్‌లలో పోషకాహారలోపంతో ఉన్న పిల్లలను పరీక్షించి అవసరమైన వారిని సీడీపీఓ సమన్వయంతో సబ్ సెంటర్‌లలో పరిశీలించి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి పోషకాహార పునరావాస కేంద్రంకు పంపించాలని సూచించారు. వైద్యారోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు కలిసి సమన్వయంతో పని చేయాలని చెప్పారు. రెగ్యులర్ సమావేశాలు నిర్వహించి సమీక్షించాలన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో హియరింగ్, డెంటల్, ఆప్తామలిక్‌ల పని తీరు తెలుసుకున్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఎర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్‌లో సైకాలజిస్ట్ ఖాళీని భర్తీ చేయాలని సూచించారు. పీహెచ్‌సీలకు ప్రతి శుక్రవారం ఏఎన్‌సీ (ఆంటీ నాటల్) చెకప్‌కు వచ్చే గర్భిణీలకు అంగన్‌వాడీ సెంటర్‌ల నుండి సీడీపీఓలు, ఏఎన్ఎంలు ఆహారం అందించాలని ఆదేశించారు. గర్భస్థ భ్రూణ హత్యలు జరగకుండా వైద్య అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్యారోగ్య అధికారి అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులను మానిటర్ చేయాలని సూచించారు. వైద్యారోగ్యశాఖలోని అన్ని విభాగాలపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కొండల్‌రావు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చునాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాతృ, ఐసీడీఎస్ అధికారిణి కృష్ణవేణి పాల్గొన్నారు.

15 రోజులుగా అందని మిషన్ భగీరద నీళ్లు

- తాగునీటికి ఇబ్బంది పడుతున్న నాలుగు గ్రామాల ప్రజలు
- నత్తనడకన సాగుతున్న తాగునీటి సరఫరా పనులు
- వ్యవసాయ బోరు, బావుల నుంచి నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయినవాణికుంట తండ, నాయినవాణి కుంటతండాలో నీళ్ల కొద్దికొద్దిగా వస్తున్నాయి. పాత జయరాం తండాలో 220 నల్ల కనెక్షన్లు ఉండగా 15 రోజుల నుంచి నీళ్ల రావడం లేదు. దీంతో ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాల్తీ తండా సమీపంలోని సుంకిశాల పంపు హౌస్ నుంచి హైదరాబాద్ జంట జంటనగరాలకు తాగునీటి అవసరాల కోసం నూతన పైపు లైన్‌ల నిర్మాణం జరుగుతుంది. అయితే ఈ నాలుగు గ్రామాలకు భగీరద నీటిని సరఫర చేసే పైపు లైన్లు తొలగించారు. వారం రోజుల్లో అక్కడి పనులు పూర్తి చేసి తాగునీటిని ఎప్పటిలాగే అందిస్తామని సూపర్ వైజర్ తెలిపారు. అయితే 15 రోజులుగా అక్కడి పనులు పూర్తి కాక పోవడంతో నాలుగు గ్రామాల ప్రజలు తాగునీళ్ల లేక అవస్థలుపడుతున్నారు. దాంతో వ్యవసాయ బోరు, బావుల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. కొంత మంది 20 రూపాయలు క్యాన్ వాటర్‌ను తెచ్చుకుంటున్నారు. ఒకవైపు వర్షాలు మరోవైపు తాగు నీళ్ల లేక అవస్థలుపడుతున్నారు. 15 రోజులుగా నీళ్ల రాక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు చెబితే



పట్టించుకోవట్లదేని ఆరోపిస్తున్నారు. తాగు నీళరోజు పంట పొలాలనుంచి తెచ్చుకోలేక సమయం అంతా నీళ్ల తెచ్చుకునేటందుకే సరిపోతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా మిషన్ భగీరద నీళ్ల అందించాలని, లేదంటే మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీళ్ల అందించాలని మహిళలు కోరుతున్నారు.

అక్కడ పని పూర్తయింది..తాగు నీటిని అందిస్తాం...

దీక్షిత్ కుమార్ (మిషన్ భగీరద ఏఈ పెద్దవూర)



జయరాం తండా రోడ్డు వద్ద చేస్తున్న పనులు పూర్తియ్యాయి. తాగు నీటిని విడుదల చేశారు. పైపు లైన్‌లో రాళ్ల ఇరికి నీళ్ల రావడం లేదు. మరమ్మత్తులు చేపట్టి వెంటనే తాగునీటిని అందిస్తాం.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు, డ్రైయినేజీ, విధి దీపాలు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పట్టణంలోని అన్ని వీధుల్లో మురుగునీరు చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, భవాండ్ల పాండు, పరుశురాములు, వరలక్ష్మి, ఎండి అంజాద్, చెనగని యాదగిరి, పల్లా బిక్షం తదితరులు పాల్గొన్నారు.



మూసి ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదల

నవతెలంగాణ-కేతెపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద ప్రాజెక్టు అయిన మూసి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడంతో శనివారం ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా అధికారులు 10,316 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 15,360 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని, నీటి పారుదలశాఖ అధికారులు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 642 అడుగుల వద్ద స్థిరంగా ఉంది. నీటి నిలువ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3.69 టీఎంసీలు నీరు నిలువ ఉంది. నాలుగు క్రస్ట్ గేట్లు సీ2, సీ3, సీ4, సీ5 లను ఒక్కో కేటును నాలుగు అడుగుల ఎత్తు మేర ఎత్తి 9,895 క్యూసెక్కుల నీటిని, కుడి ఎడమ కాలువల ద్వారా 280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజనీర్లు డీఈ చంద్రశేఖర్, ఏఈ ఉదయ్ కుమారులు చెప్పారు.

పేదల శ్రేయస్సుకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



పేదల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో 132 మందికి రూ.1.32 కోట్ల విలువైన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 2018 నుంచి ఇప్పటివరకు 15కోట్ల 98 లక్షల అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులుగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ రంగారెడ్డి, ఎంఎస్ఓ సాలయ్య, జెడ్పీటీసీ అభ్యర్థి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జువాజీ వెంకటేశ్వర్లు, కో- ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.బషీర్, మండల అధ్యక్షుడు జటావత్ రవి నాయక్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, సర్పంచులు కూన్‌రెడ్డి మల్లారెడ్డి, రావుల శ్రీను, మెండే విష్ణు ప్రియ సైదులు, బాణావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఉప ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వివిధ ప్రాంతాలలో గుంతలు పడ్డ రోడ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. మునుగోడు మండల పరిధిలో అనేక ప్రాంతాల్లో రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణికుల పట్ల ప్రమాదకరంగా మారయాన్నారు. తక్షణమే ఆ రోడ్ల మరమతులను చేపట్టాలని ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు సూచించారు. మండలం కేంద్రానికి కూతవెద్ద దూరంలో ఉన్న సోలిపురం గ్రామానికి వెళ్లేందుకు వాగుపై వంతెన నిర్మాణం చేపడతానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వంతెన నిర్మాణం చేపట్టి ఆ గ్రామంలోని ప్రజలకు రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, మురికి కాలువ నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నె ఎంపీటీసీ చాపల మారయ్యా, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యసరని శ్రీను, వేముల లింగస్వామి, దుబ్బ రాములు, కొంక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- బీఆర్ఎస్ పార్టీలో చేరికలు
- క్యాలెండర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నిరుపేదల కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నలుగురికి 11 లక్షల 50 వేల రూపాయిల ఎల్‌ఓసీ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సిరిపంగి నర్సింహ్మా, నదిపాటి అరుణ్, మేడి శివ ప్రసాద్,సిరిపంగి మధు, సిరిపంగి నరేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యాక్రమంలో సీనియర్ నాయకులు మేడి శ్రీను, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మేడి రాజు పాల్గొన్నారు.

2023-24 విద్యా సంవత్సరానికి పరీక్షా క్యాలెండర్ పోస్టర్ ఆవిష్కరణ

2023 -24 ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబీఓ) ఎక్సమ్ క్యాలెండర్ పోస్టర్‌ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతులు మీదుగా క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తున్న ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ బృందాన్ని అభినందించారు. సంస్థ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఇండియన్ బిలియన్స్ ఒలంపియాడ్ గత 2016 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ పరీక్షలను నిర్వహిస్తూ ప్రతిభను కనపరచిన విద్యార్థులను సర్టిఫికెట్స్, బహుమతులతోనూ సత్కరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రామకృష్ణ, నల్లగొండ జిల్లా హెడ్ మాధురి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అన్వార్, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్, కట్టంగూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి


నల్లగొండలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి24వ రోజుకు చేరుకున్న సందర్భంగా నల్లగొండ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు వంటావార్పు చేసి కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్


తిప్పర్తిలో..

సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఇరిగి ఎల్లేష్, దున్న అనిల్ కుమార్, బక్కతోళ్ళ రేణుక, వడ్డేపల్లి యాదయ్య, చింతకింది భద్రయ్య, ఏనుగు వాణి, సింగపంగ లక్ష్మయ్య, సింగపంగ కిరణ్ కుమార్, పెరిక కళావతి చింత నవనీత, చింతకింది రాములు, వరికుప్పల పాండు, ఉప్పునూతల శ్రీశైలం, పోలే బిక్షం, కాసర్ల భాస్కర్, మల్లయ్య, భద్రమ్మ, సైదమ్మ మౌలానా, ఈశ్వర్ కుమార్, శేఖర్ రెడ్డి, సైదులు, నాగయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం జీఓ నెం. 60 ప్రకారం రూ.19,500 నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తి మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సందర్భంగా ఉరితాలు వేసుకొని నిరసన తెలిపారు. ఈ


నిడమనూరులో..

సందర్భంగా గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, మరియమ్మ, పరమేష్ వెంకన్న, చిట్టిమల్ల బిక్షం, నర్సింహ, లాలు, పర్శరాములు, అంజయ్య, పి.సైదులు,లచ్చయ్య, దుప్పలపల్లి, చంద్రయ్య, కాసాని సైదులు, ఖలీల్, యాదయ్య ఎంకమ్మ, శ్రీనివాస్‌చారి, వెంకటమ్మ అంజమ్మ, శేషగిరిరావు, వజ్రమ్మ మరియమ్మ, నాగరాజ, మహేందర్, కృష్ణా, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : కనీస వేతనాలు లేక పెరుగుతున్న ధరలతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు మెడలకు ఉరితాళ్ల వేసుకొని నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాములు, సత్యనారాయణ, ఊర విజయ్ చిట్టి మల్ల లింగయ్య నరసింహ కృష్ణ సైదమ్మ, భాగ్యమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : చాలీచాలని వేతనాలతో గ్రామంలోని ఏళ్ల తరబడి నుండి గ్రామపంచాయతీ కార్మికులుగా


మునుగోడులో..

పనిచేస్తున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా "బతుకమ్మ మా బతుకులు మార్చమ్మ అంటూ గ్రామపంచాయతీ కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం మిస్టర్ టీ నిర్వాహకులు మేకల ప్రమోద్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోయపర్తి ప్రసాద్, మిర్యాల రమాశంకర్, గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు రెడ్డిమల్ల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు పందుల నరసింహ, దండు కృష్ణయ్య, శివశంకర్, అరుణ, లింగయ్య, పెద్దమ్మ, అండాలు, జలంధర్, దశరథ, మల్లయ్య, శంకరు తదితరులు పాల్గొన్నారు.



త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- ఊరేగింపులో పాల్గొన్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

త్యాగాలకు ప్రతీక మొహరం పండుగని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మొహరం పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని 27వ వార్డులో ఏర్పాటు చేసిన బడేనాల్ సహాబ్, చోటే నాల్ సాబ్ సవారీలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా నిర్వహించే మొహరం పండుగను అందరూ సోదర భావంతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఓల్డ్ సిటీలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఈద్గా వరకు ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీగా అభివృద్ధి చేయుట కోసం మళ్లీ కేసీఆర్‌ని గెలిపించుకొని నల్లగొండని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఓల్డ్ సిటీ హర్షరానాకి స్లాపుకు ఎమ్మెల్యే నిధులలో నుంచి పది లక్షలు కేటాయిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, సీపీఐ(ఎం) నాయకులు సుధాకర్‌రెడ్డి, హాశం, సలీం, పాలడుగు నాగార్జున, కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, కౌన్సిలర్లు పూజిత శ్రీనివాస్, అభిమన్యు శ్రీను, ఎడ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముభీన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పర్యావరన పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం (హరితహారం) మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఊరి బయట రహదారుల వెంబడి పిచ్చి మొక్కల్ని కాకుండా పండ్లను ఇచ్చే చెట్లను నాటినట్లయితే కోతులు జనం మధ్యలోకి రాకుండా గ్రామ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మధుసూదన్‌రెడ్డి, పైడిమరి రంగనాథ్, కౌన్సిలర్ గంధం రామకృష్ణ, పాతూరి ప్రసాద్, రాజేందర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, గొల్ల అశోక్, గిరి, చల్లా నాగేందర్, కోడి రెక్క ఇంద్ర కుమార్, తాళ్ల వెంకట్‌రెడ్డి, గుంటి జనార్ధన్, ప్రీతం సంతోష్, ఓరుగంటి శివ, ఐ.మొబైల్ శ్రీనివాస్, ఆర్టీసీ రాజా, నందిపాడు అంజి, కాసర్ల రామారావు, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాల్గోరోజూ పల్లెపల్లెకు కాంగ్రెస్

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. నకిరేకల్ పట్టణంలో సాగిన ఈ పాదయాత్రలో శ్రీధర్ పలువురు వ్యాపారస్తులను, ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజుగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జ్యోతిబస్, టౌన్ ప్రెసిడెంట్ ముద్దం విజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పుగిల్ల శంకర్, కొత్తపల్లి ఎల్లయ్య, సమ్మెట నాగరాజు పాల్గొన్నారు.

శ్రీశైలం వైపు కృష్ణమ్మ పరుగులు

- శ్రీశైలం ప్రాజెక్టుకు 2,24,719 క్యూసెక్కుల వరద

నవతెలంగాణ-నాగార్జునసాగర్‌ం


ఎగువ కృష్ణనది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుండడంతో ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండి జలకళను సంతరించుకున్నాయి. శనివారం సాయంత్రానికి ఎగువ ప్రాజెక్టుల నుండి 2,24,719 క్యూసెక్కుల భారీ వరద నీరు శ్రీశైలం జకసాయానికి వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకుగాను 831.40 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 50.94 టీఎంసీల నీటి నిల్వకు చేరుకుంది. నాగార్జునసాగర్ జలాశయానికి ఎలాంటి ఇన్ ఫ్లో కొనసాగడం లేదు. దీంతో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుతం 515.30 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 140.8451 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి కాలువ ద్వారా 4,848 క్యూసెక్కులు, ఎస్.ఎల్బిసి ద్వారా 1350 క్యూస్సేకుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, ఎడమ కాలువ, లోలేవల్ కెనాల్ ద్వారా ఎలాంటి నీటి విడుదల లేదు. జలాశయం నుండి దిగువకు ఎలాంటి నీటి విడుదల కొనసాగడం లేదు.

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సీజేఎస్ఎస్ అధ్యక్షులుగా సైదులుముదిరాజ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జన సేవా సంఘం(సీజేఎస్ఎస్) దివ్యాంగా అధ్యక్షులుగా కోల సైదులు ముదిరాజ్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా సింగు రాంబాబు, కోశాధికారిగా జటోత్ శంకర్ నాయక్‌లను ఎంపిక చేశారు. ఎక్స్టెన్షన్ చైర్మెన్‌గా మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎంపికైన కోల సైదులు ముదిరాజ్‌ను పలువురు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ మూడంబయ రామానుజ చార్యులు, కర్నాటి రమేష్, క్లబ్ ముఖ్యులు డాక్టర్ జాడి రాజు, పాశం రవీందర్‌రెడ్డి, గోపాలకృష్ణ, గుండా రామారావు, కంచర్ల అనంతరెడ్డి, బీఎం. నాయుడు శివకోటి మధు, సింగ్ సైదులు, నాగు నాయక్, బంటు లింగయ్య ముదిరాజు, కొక్కు వీరన్న, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ పరమేశ్‌కు సన్మానం
నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలకేంద్రంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పరమేశ్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం ఎస్ఐకి పూల మాలలేసి,శాలువా కప్పి సన్మానించడంతో పాటు పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్ల ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టుమధు, జెడ్‌సీ వై.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి రామస్వామి, చార్టర్ ప్రెసిడెంట్ కె.సీతారాంరెడ్డి, పూర్వాధ్యక్షులు కె.శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.





పార్థివదేహానికి నివాళి
నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఐలాపురం గ్రామవాసి కోట మల్లయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ.చాంద్‌పాషా, ఐలాపురం గ్రామ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను,వార్డుసభ్యులు నాగరాజు, పెద్దవెంకన్న, పరుశరాములు,శివయాదవ్,దాస్‌తండా శంకర్,కిరణ్,వెంకటేష్,కృష్ణరవి, చారీ,సైదులు,గంగరాజు,శ్రీను పాల్గొన్నారు.



యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి
• జిల్లా గౌరవ సలహాదారులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్
నవతెలంగాణ-సూర్యాపేట

టీ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ యూనియన్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ యూనియన్ జిల్లా గౌరవ సలహాదారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.శనివారం స్థానిక విఘ్నేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ యూనియన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.వెల్ఫేర్ యూనియన్ సభ్యులు ఐక్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో పనిచేయాలని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా ఏర్పాటుతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా, పట్టణ అభివృద్ధికి మంత్రి ఎంతో పాటు పడ్డారని తెలిపారు.జిల్లా ఏర్పాటు అనంతరం ఆటో మొబైల్ షాపులు విస్తరించడం హర్షణీయమని చెప్పారు.18 సంవత్సరాలు నిండిన వారినే మెకానిక్ లుగా తీసుకోవాలని సూచించారు. మెకానిక్లకు జీవితబీమా రూ.5లక్షలు, మృతి చెందిన వారికి రూ.50వేలు, ప్రమాదంలో గాయపడిన వారికి రూ.10వేలు, 60 ఏండ్లు దాటిన మెకానిక్‌లకు రూ.30వేలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారికి రూ.10వేలు ఇస్తామన్నారు.అనంతరం నూతన పట్టణ అధ్యక్షుడిగా అన్నమయ్య రాముయాదవ్‌ను ప్రకటించారు. యూనియన్ అభివృద్ధికి సంఘటితంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో హీరో షోరూం ప్రొపైటర్ రాచర్ల కమలాకర్,టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పట్టణ అధ్యక్షులు అన్నమయ్య రాముయాదవ్, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల కృష్ణ, కోశాధికారి షేక్‌మస్తాన్, వ్యవస్థాపక అధ్యక్షులు సోమేష్, గౌరవ అధ్యక్షులు యూసుఫ్‌ఖాన్,మూర్తి, వెంకటేష్, లింగారెడ్డి, నగేష్, గౌరవ సలహాదారులు శ్యామ్,యల్లయ్య, నరేందర్,శ్రీను, సురేందర్ నాయుడు, క్షమ శిక్షణ కమిటీ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల శ్రీను, ఉపాధ్యక్షులు గణేష్‌నాయుడు, సుదర్శన్ రావు, సతీష్ యాదవ్, సహాయ కార్యదర్శులు అంజయ్య, శ్రీకాంత్‌నాయక్,రఘు, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం చర్చలకు పిలవాలి
నవతెలంగాణ-కోదాడరూరల్

24 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ పని విధానంతో విధానాన్ని రద్దు చేయాలన్నారు. అధికారం మీద ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వానికి లేదన్నారు. ఇటీవల కాలంలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మిక జేఏసీతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మిట్ట గడుపుల ముత్యాలు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ముత్తయ్య, కార్మికులు షేక్ సైదా,ఉష, సైదమ్మ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి
• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మారుమూల గ్రామాల అభివృద్ధి సైతం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో అమరవరం టూ అంజలిపురం మార్గ మధ్యలో గల వంతెన పనులను ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. 96 లక్షల రూపాయల వ్యయంతో ఈ వంతెనను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం ఏడు వంతెనలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అనంతరం అమరవరం గ్రామ రైతులు గత ఏడాది పంటలు సమృద్ధిగా పండినందున వరి కంకులతో ఏర్పాటు చేసిన పచ్చి తెగులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి బహుకరించగా ఆ పిచుక గూడ్లు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, అమరవరం సర్పంచ్ సుజాత అంజిరెడ్డి, అంజలిపురం సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, పీఏసీయస్ చైర్మెన్ అన్నెం శౌరిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కామిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



రోట్ మేకర్ సంస్థను అభినందనలు : ఎమ్మెల్యే
నవతెలంగాణ-హుజూర్‌నగర్

రోట్ మేకర్ సంస్థ హైదరాబాద్ వారు ఏర్పాటు చేసిన 15వ యూనివర్సల్ సంబరాల్లో శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఆ సంస్థ స్థాపించి 15 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆ సంస్థలో పనిచేసే 15 వేల మంది ఉద్యోగులు, యాజమాన్యం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్మిస్తున్న అనేక సినిమాలు ఊహాజనిత చిత్రాలు, రోబోటిక్స్ సౌండ్ ఎఫెక్ట్, గ్రీన్ రెడ్ స్ర్కీన్ క్రియేషన్స్‌ను అద్భుతంగా తెరకెక్కిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

• ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి
నవతెలంగాణ-హుజూర్‌నగర్



జిల్లాలోని వైద్యశాఖ అధికారులు అనుమతులు లేని ఆర్ఎంపీ, పీఎంపీలపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పట్టణప్రజలు కోరుతున్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆర్ఎంపీ,పీఎంపీలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వారి వద్ద మామూలు తీసుకొని వదిలివేయడంతో సమస్య మరింత జటిలమవుతుంది.వీరు నిర్వహించే క్లినిక్‌కేంద్రాలకు అనుమతులు లేకపోయినప్పటికీ ఆస్పత్రులు ఏర్పాటు చేసుకొని కాంపౌండర్లను నియమించుకొని ఎంబీబీఎస్ చదివిన డాక్టర్ల మాదిరిగానే వ్యవహరిస్తూ వైద్యం చేస్తూ అందిన కాడికి రూ.వేలు తీసుకుంటూ తెలిసి తెలియని వైద్యంతో పసిపిల్లల నుండి పండు వయస్సు వారి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరికొంతమంది ఆర్ఎంపీలు తమఆసుపత్రికి అనుబంధంగా మెడికల్ షాపులు వివిధ పరీక్ష కేంద్రాలను అనుబంధంగా ఏర్పాటు చేసుకొని తమ వద్దకు వచ్చే రోగులకు అవసరం ఉన్న లేకున్నా పరీక్షలు నిర్వహించుకుంటూ ఫీజుల రూపంలో వేల రూపాయలు గుంజుతున్నారు ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న జిల్లా ఆరోగ్య వైద్య సిబ్బంది పోలీసులు ఆట తదుపరి వదిలివేయడం వల్ల తిరిగి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాలంటే వేలకు వేల రూపాయలు ఖర్చవుతున్నాయని చిన్నచిన్న వైద్యం కోసం ఆర్ఎంపీల దగ్గరికి ప్రజలు వెళ్లడం వారి వైద్యం వికటించి ప్రాణాలు పోగొట్టుకోవడం సర్వసాధారణమైపోయింది.తీరా ప్రాణాల మీదికి వచ్చినప్పుడు మెరుగైన వైద్యం కోసం కోదాడ ఖమ్మం పట్టణాలలో ఉన్నటువంటిపెద్ద ఆసుపత్రులకు వెళ్లడం తరచుగా హుజూర్నగర్ లో జరుగుతుంది ఆదివారం మఠంపల్లి మండల పరిధిలోని బిల్యానాయక్‌తండాకు చెందిన బానోత్ రమేష్ స్వాతి కుమారుడు కుమారుడు(03) జలుబు, దగ్గు,జ్వరంతో హుజూర్‌నగర్ పట్టణంలోని మఠంపల్లి వెళ్లే రహదారిలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలో ఉన్న కాంపౌండర్ బాబుకు జ్వరం ఉన్నదని ఆర్ఎల్ సెలూన్ బాటిల్ పెట్టడంతో పాటు యాంట్రాసిన్ 100 ఎంజి డేక్సా 2 ఎంజీ తదితర బాటిల్ ఎక్కించడంతో ఆ డోస్ తట్టుకోలేక బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.పరిస్థితి గమనించిన కాంపౌండర్ వేరే పెద్ద ఆస్పత్రికి తరలించాలని తల్లిదండ్రులకు తెలియజేసింది.దీంతో తల్లిదండ్రులు బాబును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు యత్నిస్తుండగానే ప్రాణాలు కోల్పోయాడు.దీంతో మృతదేహాన్ని సంబంధిత ఆర్ఎంపీ డాక్టర్ ఇంటి ముందు ఉంచి చనిపోయిన బాబు తల్లిదండ్రులు బంధువులు ఆందోళనకు దిగారు.దీంతో తీవ్ర వద్యక్త పరిస్థితి ఏర్పడింది.పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు చేరుకొని ఎటువంటి హింసాత్మక చర్యలు చేపట్టకుండా కాపాడారు.తదనంతరం బారుని తల్లిదండ్రులు బంధువులు ఆస్పత్రి నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్‌ను నిలదీయడంతో గత్యంతరం లేని పరిస్థితిలో సదరు ఆర్ఎంపీ బాబు తల్లిదండ్రులకు రూ.4 లక్షలిచ్చేవిధంగా ఒప్పందం జరిగినట్టు తెలిసింది.ఈ ఆస్పత్రిలో గతంలో కూడా ఇటువంటి సంఘటనలు రెండు జరిగాయి.అయినప్పటికీ కూడా పరిస్థితిలో మార్పు రాలేదు.చనిపోయినప్పుడు బంధువుల కుటుంబాలకు డబ్బులివ్వడం తదుపరి వైద్యం చేసి లక్షల రూపాయలు సంపాదించడం ఇక్కడ అలవాటుగా మారింది.ఈ విషయాలన్నీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలిసినప్పటికీ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.జిల్లాలో ఉన్న ఆర్ఎంపీ,పీఎంపీ డాక్టర్ల వివరాలు తీసుకొని అక్కడ వారికి వైద్యం చేయడానికి కావాల్సిన అనుమతులు ఉన్నాయా లేవా ఏ మేరకు ఆస్పత్రిలో వైద్యం చేయవచ్చునే విషయాన్ని విచారణ జరిపి అనుమతులు లేని ఆస్పత్రుల యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లయితే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావు.ప్రజల ప్రాణాలతో వైద్య ఆరోగ్యశాఖ ఆడుకుంటుంది.ఇప్పటికైనా మరికొన్ని సంఘటనలు జరగకముందుకే వైద్య



ఆరోగ్యశాఖ ఆధీనంలో ఉన్న అధికారులచే తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని ఆర్ఎంపీ డాక్టర్లు వైద్యం చేయకుండా కఠినచర్యలు చేపట్టినట్టయితేనే ఇటువంటి సంఘటనలు పునరావతం కావు. ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుంది.తెలిసే తెలియని వైద్యం చేసి రోగుల ప్రాణాలను కొంతమంది ఆర్ఎంపీలు వ్యవహరించడం మూలంగా ఆర్ఎంపీల వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుంది.భవిష్యత్‌లో ఎటువంటి సంఘటనలు జరగకుండా జిల్లా స్థాయిలోనూ డివిజన్ స్థాయిలోనూ ఆర్ఎంపీ, పీఎంపీల సంఘాలు సమావేశం ఏర్పాటు చేసుకొని ఏ మేరకు తాము వైద్య సేవలు అందించుకోవచ్చని చర్చించుకుని నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం
డిప్యూటీ డీఎంహెచ్ఓ -నిరంజన్

సంబంధిత ఆస్పత్రుల యాజమాన్యాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లలో వారి పరిధిని మించి వైద్యం చేయొద్దు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జలగం సేవలు అపూర్వం, అభినందనీయం
నవతెలంగాణ-తిరుమలగిరి





సృష్టిలో మానవజన్మ కన్నా గొప్పజన్మ ఏ జీవికి లేనందున మనిషిగా పుట్టి మనుషులలో కష్టాలు తీర్చడానికి వచ్చిన సుపరిచితుడు,సౌమ్యుడు, వినమ్రశీలి గ్రామీణ వైద్యుడు లయన్ జలగం రామచంద్రన్‌గౌడ్.మారుమూల గ్రామం మద్దిరాలలో జలగం బుచ్చయ్య, బుచ్చమ్మ పుణ్య దంపతులకు ఈశ్వర ప్రసాదంగా జన్మించి తను సమాజంలో అనేకమంది ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, నిరక్షరాస్యత చూసి చలించిపోయి తాను సమాజం కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో వైద్యం, విద్య నేర్చుకుని అనేక పేద రోగులకు ఉచితంగా సేవలు అందించిన ప్రజా సేవకుడు రామచంద్రుడు. లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా 2022-2023.తిరుమలగిరి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంప్ మరియు ఉచిత మందుల పంపిణీ,ఈసీజీ, ఎక్రే 2000 మందికి క్యాంప్ నిర్వహించారు.అలాగే ఉచిత ఫిజియోథెరపీ, ఇంటర్ విద్యార్థినికి పేదరికం ఉన్న కారణంగా కణితి ఆపరేషన్ పర్మినెంట్ ప్రాజెక్టుగా సాయిబాబా గుడిలో వాటర్ ట్యాంకు,నల్లాలు, శివాలయంలో ఫ్యాన్లు, మోడల్ స్కూల్లో ఫ్యాన్లు, లైట్లు క్విజ్ ప్రోగ్రాములు బహుమతుల పంపిణీ చేశారు. గేమ్స్ కిట్, వెంకటేశ్వర స్వామి గుడిలో గ్రిల్స్,ఫణిగిరి అనాథాశ్రమంలో వాటర్‌ట్యాంకు, నల్లాలు, సింకులు,వినాయకుని గుడిలో మైక్‌సెట్,కార్డ్‌లెస్ మౌత్ పీసులు, ఆమ్లిఫైర్ వివిధ అనాథాశ్రమంలో అన్నదానాలు, చెద్దర్ల పంపిణీ, బట్టలు పంపిణీ చేశారు.కేన్సర్ బాధితునికి ఆర్థికసాయం,పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్రజల సౌకర్యార్థం వివిధ సెంటర్లలో సుమారు 30 సిమెంట్ బెంచీలు కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా చేయించారు.అందరికీ ఆదర్శప్రాయుడై మానవసేవే మాధవ సేవగా భావించారు.ప్రజల మన్నన పొంది నాడు అందరికీ ఆదర్శప్రాయులయ్యారు.జలగం రామచంద్రగౌడ్ లయన్స్ క్లబ్ అధ్యక్ష పదవి వరించిన నాటి నుంచి అనేక ప్రజా ప్రయోగ కార్యక్రమాలు నిర్వహించి లయన్స్ క్లబ్‌కు వన్నె తెచ్చారు.సుమారుగా 140 కి పైగా ప్రజా ఉపయోగ కార్యక్రమాలను నిర్వహించారు. తన జీవితంలో అనేక జిల్లా ఇంటర్నేషనల్ అవార్డులను సొంతం చేసుకున్న ఘనత రామచంద్రునిది. జిల్లాస్థాయిలో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ,ద్వితీయ బహుమతులు ఇచ్చి అనేక మంది ఉత్సాహకులను ప్రోత్సహించారు.మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడి రోగాలను రూపు మాపుతున్న జలగం రామచంద్ర గురించి ఎన్ని చెప్పినా తక్కువే. జలగం రామచంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ మాటల్లో పుట్టుక, చావు మన చేతుల్లో లేవు. కేవలం జీవితం మాత్రమే మన చేతుల్లో ఉంది. నా జీవితంలో వైద్య వృత్తి చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు.అనేకమందికి స్వస్థత చేకూరినప్పుడు వారి కళ్ళల్లో సంతోషం నాకు ఈ జీవితం చాలు అనిపించేదన్నారు.నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలను రోగాల నుంచి కాపాడుకోవడానికి అనేక మెగా హెల్త్ క్యాంప్స్ నిర్వహించాను. మరియు మునుముందు కూడా నిర్వహిస్తానన్నారు.2022 2023 లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా నా బాధ్యత లను మనసా, వాచ, కర్మణా మరియు నిస్వార్థంగా పనిచేసినందుకు చాలా సంతోషాన్ని పొందినట్టు తెలిపారు.ఇంకా నా జీవితం పేదల కోసం పనిచేస్తానని, అందరికీ నేను చేసిన సేవలో సహకరించిన మంచి మనసున్న మహారాజు లయన్ ఇమ్మడి సోమనర్సయ్య, ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ లయన్ కోటాచలం డీఎంహెచ్ఓ సూర్యాపేట, లయన్ నర్సోత్తంరెడ్డి, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఫాస్ట్ కార్యదర్శులు, ఫాస్ట్ ట్రెజరర్లు, పాస్ట్ ఉపాధ్యక్షులు, ఫాస్ట్ డైరెక్టర్లు, కార్యదర్శి అయిత శ్రీనివాస్ ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, 68 మంది లయన్ సభ్యులు అందరికీ, మిత్రులందరికీ, ముఖ్యంగా పీఎస్‌టీలు చేసిన సేవలు అమోఘమని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



బీటీ రోడ్డు మంజూరు చేయాలని నిరసన
నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మొండికుంట తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామాలైన రూప్లతండాలకు బీటీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్ డిమాండ్‌చేశారు.శనివారం ఈ విషయమై ఆ పార్టీ ఆధ్వర్యంలో రహదారిపై ఉన్న నీటిగుంతల్లో నాట్లు వేస్తూ బతుకమ్మలను వదులుతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసులకు సరైన రహదారి లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అనేక మార్లు తమ బాధలను ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందన్నారు.కేవలం 200 మంది ఉన్న గ్రామానికి కూడా రోడ్డు వేయాలా అని హేళనగా మాట్లాడడం సబబు కాదన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో సర్పంచిని ఏకగ్రీవం చేసుకున్నట్టయితే రూ.10లక్షల బడ్జెట్ కేటాయిస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలంతా కలిసి ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకున్నారన్నారు. కానీ సర్పంచ్ పదవి కాలం పూర్తికావస్తున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్ కేటాయించకపోవడం పాలకుల అసమర్ధతనానికి నిదర్శనమని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, కాంగ్రెస్ జిల్లానాయకులు పర్రెపాటి యుగంధర్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, కోటినాయక్‌తండా సర్పంచ్ రామోజీ, యువజన సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండనాగరాజు, ఎంసీతండా గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ రవి, లావుడియా మహేష్, వెంకన్న, యాకుబ్, వార్డుసభ్యులు లావుడ్యా కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బోండ్ల వంశీ, యశ్వంత్ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ నాయకులు సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ పునరుద్ధరణకై నూతన కమిటీ ఎన్నిక
నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో 15వ శతాబ్దం నాటి మహాకవి పిల్లలమర్రి పినవీరభద్రుని విగ్రహ ఏర్పాటు, పురాతన గ్రంథాలయ పునరుద్ధరణకై నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఈ మేరకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా బాలే ఆనంద్, కమిటీ అధ్యక్షులుగా చింతలచెరువు నాగరాజు, ఉపాధ్యక్షులుగా కుమ్మరికుంట్ల నాగరాజు, రేగుల ఉపేందర్, కోశాధికారిగా కొరివి సతీష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు చింతలచేర్వు నాగరాజు మాట్లాడుతూ పినవీరభద్రుని చరిత్ర భవిష్యత్‌తరాలకు అందించాల్సిన బాధ్యత గ్రామస్తులుగా తమపై ఉందన్నారు.శతాబ్దాల కింద ఏర్పాటైన బేతిరెడ్డి గ్రంథాలయం, వివేక వాహిని పునర్నిర్మించుకోని విద్యార్థులకు, కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఉద్యోగార్థులకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచుతామన్నారు. సమావేశం లో రాపర్తి మహేష్ కుమార్, జెరిపోతుల భిక్షం, ఐతగోని మహేష్,నక్క సైదులు, దాసరి శంకర్, గంగాధర సతీష్, బంగారి నరేష్, కొండ సాయి, తుటిపల్లి మహేష్, చెరుకుపల్లి కర్ణాకర్, నవీన్, గోపి, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి
నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తిరుమలగిరి మండల కార్యాలయంలో శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ కలిసి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర బడ్జెట్ రెండోవ 2022- 23 సమావేశాల్లో భాగంగా శాసనసభలో సీఎం కేసీఆర్ కల్వకుంట్ల చంద్రశేఖరరావు, ఆర్థికమంత్రితన్నీరు హరీష్‌రావు ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఏప్రిల్ 2023 నుంచి ప్రారంభమవుతుందని, వేతనాలు పెంచుతామని చేసిన ప్రకటనను తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులందరూ స్వాగతించామన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షలు కేజీబీవీ, యుఆర్ఎస్ బోధన బోధనేతర సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్స్,పీజీసీఆర్టీ, సీఆర్టీ, పీఈటీ, ఏఎన్ఎం, అకౌంటెంట్స్, కుక్స్,వాచ్‌మెన్, స్కావెంజర్స్, క్రాఫ్ట్, కంప్యూటర్ టీచర్స్‌గా పాఠశాల స్థాయిలో వీటీస్కూల్ కాంప్లెక్స్ పరిధిలో క్లస్టర్ రీసోర్సెస్ పర్సన్స్ భవిత కేంద్రాల్లో ఐఈఆర్పీ ఎమ్మార్సీలో ఎంఐఎస్ కోటి కోఆర్డినేటర్స్,సీసీఓఎస్, మెసెంజర్స్, జిల్లా కార్యాలయాల్లో ఏపీవోఎస్, సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్స్, డిఎల్ఎంటి మరియు అటెండర్స్ గా వివిధ హెూదాల్లో 21 వేలకు పైగా ఉద్యోగులను గత 15 ఏళ్లుగా పనిచేస్తున్నాము. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మా వంతు కృషి చేస్తున్నామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో టీఎస్-ఎస్ఏజేఏసీ ఉద్యోగులు పి.శ్యామ్, ఆర్.సోమేశ్, ఆర్.సుస్మిత, కవిత, సత్యనారాయణ, సీహెచ్.రేణుక, బీ.లత, డి.సునీత, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని 9 మండలాల కేజీబీవీ,యూఆర్ఎస్, ఎంఆర్సీ, సీఆర్సీ, బోధన, టెక్నికల్, నాన్‌టీచింగ్, టీఎస్ఎంఎస్ విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు.



'మణిపూర్‌ఘటనకు కేంద్రం బాధ్యత వహించాలి'
నవతెలంగాణ-కోదాడరూరల్

మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న దాడులు, హింసాకాండకు ఆ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపీ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మూడు నెలలుగా మైతే ఈ కుకీల మధ్య జరుగుతున్న అల్లర్లను నిరోధించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. మహిళలపై లైంగిక దాడికి పాల్పడిని వారిని కఠినంగా శిక్షించాలన్నారు. వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అల్లర్లకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. మణిపూర్లో ప్రజలకు రక్షణ కల్పించి శాంతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సీఐటీయూ జిల్లా నాయకులు మిట్ట గనుపుల ముత్యాలు, సోమపొంగు రాధాకృష్ణ, నాయకులు జంగపల్లి సాయికుమార్, దాసరి శ్రీనివాస్, సంపత్, ఎంకన్న రెహమాన్, జిల్లేపల్లి సాగర్, నారదస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నృసింహునికి వెండిప్లేట్ బహూకరణ
నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహునికి శనివారం హైదరాబాద్ చెందిన మహేందర్‌రెడ్డి శాలిని దంపతులు వెండిపళ్ళెం బహుకరించారు. దీని విలువ రూ.49,100 తో 5కేజీల 30గ్రాముల ఉందన్నారు. ఈక్రమంలో ఆలయకమిటీ మెంబర్ కండే వెంకన్న, న్యాయవాది కొనతం శ్రీనివాసరెడ్డి, అర్చకులు తూమటి కృష్ణమాచార్యులు, పద్మ నాభ చార్యులు, బదరీనారాయనా చార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 354 రోజుకు చేరింది. ఈ దీక్షకి ఉపసర్పంచ్ గంజిపాండు, చల్లూరి చిన్నపోచయ్య, బూడిదశ్రీనివాస్, ఎలగందులశ్రీనివాస్ సీసశ్రీపతి, మారమైయినసోమయ్య, బందిలయదగిరి బల్లనరహరి, కటకంనగేష్, కటకంశివ, శ్యామలాభాస్కర్, నెరల్లభద్రయ్య,మంగలిపల్లిరాములు,కటకంప్రశాంత్, గోళికిరన్, కటకంగణేష్ ,గణపురంనర్సింహులు, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లిశ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుకపెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్,మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం భువనగిరి వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ యువకులకు క్రీడాసామగ్రి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.క్రీడలు శరీర ధృఢత్వానికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగిశెట్టి చంద్రశేఖర్, సందగల్ల నరేష్,ముత్తిరెడ్డి బబ్లు, సంగి పరమేష్, పొట్ట నరహరి, సంద గళ్ళ కార్తిక్ ,శీలం నాగరాజు, ఎర్రోళ్ల కర్ణాకర్ , సంగి శివాజీ, మన్నే సాయి, సిద్ధార్థ చీర గణేష్, కుర్మిల అఖిల్ ,మొరుగు బన్నీ, ముత్తిరెడ్డి నవీన్, ఎర్రోళ్ల వేణు, నల్లగొండ వినయ్ ,ఐలేష్ ,ఎర్రోళ్ల శివ, తదితరు యువకులు పాల్గొన్నారు.



కల్లుగీతకార్మిక సంఘం అధ్యక్షునిగా సత్తయ్య ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా గడ్డమీది సత్తయ్య, ఉపాధ్యక్షునిగా సుదగాని పరుశరాములు, కార్యదర్శిగా బాలయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డైరెక్టర్‌గా సుదగాని సత్యరాజయ్య,గడ్డమీది వెంకటేష్, మొగులగాని అంజనేయులు, గడ్డమీది రామచంద్ర, మల్లంబాబు,మొగుల గాని వెంకటేశ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి నియామకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్, ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, సంఘం నాయకులు యాదగిరి, శ్రీనివాస్, మల్లేష్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



ఏసిరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఏసిరెడ్డి నర్సింహారెడ్డి 33వ వర్ధంతిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారి స్థూపానికి నివాళులర్పించి విప్లవజోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో గీతకార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని గుండ్లగూడెం గ్రామానికి చెందిన పూసలోజు రాములు ఇండ్లు వర్షం కారణంగా కూలిపోవడంతో శనివారం గ్రామసర్పంచ్ మహేందర్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించడంతో పాటు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గంపల విజయ్‌కుమార్,పాల సంఘం చైర్మెన్ మైదం రంగయ్య,నాయకులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని కేర్చిపల్లి చెందిన అచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలు కావడంతో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.51,500, అలాగే శ్రీకాంతాచారికి రూ.28 వేల చెక్కును శనివారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల మంజులనాగరాజు, బీఆర్ఎస్ గ్రామశాఖఅధ్యక్షులు సత్తిరెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా రైతుబీమా పథకం

నవతెలంగాణ-అడ్డగూడూర్

పేదలకు రైతుబీమా పథకం అండగా ఉంటుందని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి,ఎంపీపీ దర్శనాల అంజయ్యలు అన్నారు.శనివారం మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో పులిపలుపుల యాదగిరి మృతి చెందారు.ఇతనికి మంజూరైన రూ.5 లక్షల రైతుబీమా చెక్కును అందజేసి మాట్లాడారు.రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన రైతుబీమా పథకంతో రైతులకు లాభం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షకార్యదర్శులు నాగులపెల్లి దేవగిరి,గజ్జెల్లి రవి,బీఆర్ఎస్ మండల నాయకులు పరమేష్ గూడెపు, బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్, బీఆర్ఎస్ మండల నాయకులు బాలెంల అయోధ్య, గూడెపు పరమేష్,మేకల ప్రవీణ్, బాలెంల పరుశరాములు, బాలెంల నరేందర్, ఫణికెర సూర్యకుమార్, క్రాంతికుమార్, గూడెపు సురేష్, బాలెంల సోమయ్య, పులిపలుపుల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని గుండ్లగూడెం గ్రామానికి చెందిన ఈసారపు యాదగిరి రోజులాగే కల్లుగీయడానికి తాటిచెట్టు ఎక్కి గీత పెట్టే క్రమంలో కాలుజారి ఒక్కసారిగా కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు దగ్గరలో ఉన్న ఆలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.గౌడ ఐక్యసాధన సమితి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దూసరి మురళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీసభ్యులు దూపటి వెంకటేశ్ మాట్లాడుతూ యాదగిరి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య మాజీ సర్పంచ్ జూకంటి పౌల్ పాల్గొన్నారు.

బీమగాని మల్లయ్య జీవితం ఆదర్శనీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



సీపీఐ(ఎం) నాయకులు బీమగాని మల్లయ్య జీవితం ఆదర్శనీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులో బీమగాని మల్లయ్య 14వ వర్ధంతి సభను సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి బీమగాని మల్లయ్య జీవితం ఆదర్శ నీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిం చాలన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేసినప్పుడే అమర వీరులకు మన మిచ్చే నిజమైన నివాళి అన్నారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 9 ఏండ్ల కాలంలో కులం,మతం పేరుతో ప్రజలను విడగొడుతూ సమస్యలను పరిష్కరించకుండా పబ్బం గడుపు కుంటుందన్నారు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం చేసి చంపడం దారుణమన్నారు.మణిపూర్ సంఘటనపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం సరికాదన్నారు.అంతకుముందు మల్లయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మండల కార్యదర్శి బబ్బూరిపోశెట్టి, సర్పంచ్ బీమగాని రాములు, శాఖ కార్యదర్శి కాలే స్వామి, నాయకులు జోగు శ్రీనివాస్, మిర్యాలచంద్రయ్య, గుర్రం కిష్టయ్య, జోగుయాదగిరి, కాల్లేవెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెపై సీఎం స్పందించాలి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, ఇతర సమస్యలపై గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెపై సీఎం కేసీఆర్ స్పందించి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారానికి 24వరోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సమస్యతో వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బురు సత్యనారాయణ, గ్రామపంచాయతీ మండల జేఏసీ అధ్యక్షులు డి.రామ నర్సయ్య, ఉపాధ్యక్షులు బి. బాలరాజు, ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాస్, బి.నర్సింహ, సహాయకార్యదర్శి ఎన్.నర్సింహులు, కోశాధికారి స్వామిదాస్, ఎ.నవీన్, కార్యవర్గ సభ్యులు జి.స్వప్న, జగత్‌రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, కృష్ణ, సిబ్బంది జి.నరేష్‌కుమార్, ఇస్తారి, శంకరమ్మ, అశోక్, భాస్కర్, సుధాకర్, స్వామి, ఐలయ్య, రేణుక, అండమ్మ,లక్ష్మీ, శ్రీలత, సత్తయ్య, రజిని, రాజు,మౌలాన, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడిరమేశ్ మద్దతు తెలిపారు.జీపీ కార్మికులు ఎంపీడీవో ఆఫీసు నుండి ప్రదర్శనగా అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఎక్బాల్,డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి చెన్నరాజేశ్, జేఏసీ



మండల కన్వీనర్ గాదెపాక రమేశ్, బాబురెడ్డి, రామచంద్రయ్య, కొమురయ్య,ఉప్పలమ్మ,మల్లమ్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మూకుమ్మడి దాడి-వ్యక్తి మృతి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



పాత బకాయి చెల్లించే వరకు మీ పొలాన్ని నేను దున్నలేను అన్నందుకు ముగ్గురు వ్యక్తులు కలిసి ఒక వ్యక్తిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచి అతని మృతికి కారణమైన ఘటన మండలంలోని చిత్తాపురంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.ఎస్సై ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తాపురం గ్రామానికి చెందిన కొళ్ల నర్సిరెడ్డి(60)అదే గ్రామానికి చెందిన అరూరు వెంకటయ్య పొలాన్ని కొంతకాలం నుండి కిరాయికి దున్నుతున్నాడు.యాసంగి సీజన్‌లో ట్రాక్టర్ దున్నిన కిరాయి డబ్బులు పూర్తిగా ఇస్తేనే మీ పొలాన్ని దున్నుతానన్నాడు.అంతవరకు పొలం దున్ననని అన్న కొల్లు నర్సిరెడ్డి గ్రామ పంచాయతీ వద్ద ఉన్నాడని తెలుసుకున్న అరూరు వెంకటయ్య కొడుకులుఅరూరు ఉపేందర్, అరూరు శ్రవణ్, అరూరు వెంకటయ్య భార్య బాలమ్మ ముగ్గురు కలిసి మూకుమ్మడిగా కొల్లు నర్సిరెడ్డిపై దాడి చేశారు.ఈ ఘటనలో అరూరు ఉపేందర్ నర్సిరెడ్డి పొత్తికడుపులో బలంగా తన్నడంతో తీవ్రంగా గాయపడి అక్కడే స్పృహతప్పి పడిపోయాడు.గ్రామస్తుల సహకారంతో కొడుకు కొల్లు శంకర్‌రెడ్డి తండ్రిని చికిత్స నిమిత్తం రామన్నపేట ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అత్యవసర చికిత్స నిమిత్తం భువనగిరి తరలించాలని ఇచ్చిన సూచన మేరకు భువనగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.పొలం దున్నడం లేదనే కక్షతో దాడి చేసి హత్య చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆలేరురూరల్

18 ఏండ్ల నుండి 50 ఏండ్లలోపు వారు మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ కోరారు.శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో నిర్వహించిన మెగా ఉచితడ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.యువతీ యువకులకు ఉచిత లైసెన్స్ అప్లికేషన్ ఫామ్స్ తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్,మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేష్,వార్డు సభ్యులు తోడేటి నరేందర్ ,జంగా పరుశ రాములు, గుర్రాల బాలరాజు, నాయకులు బాసెట్టి రాజు, రమేష్, పాండు,గణేష్,నర్సింగరావు,సంపత్, కాలేందర్,తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కొనసాగుతున్న వివక్ష

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని
బాధితుల ఫిర్యాదు

సంస్థాన్‌నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో పీర్ల పండుగ సాక్షిగా దళితులపై వివక్ష కొనసాగుతుందని,మా కాలనీలోకి, ఇండ్లలోకి పీర్లను తీసుకురావాలని ఆ గ్రామానికి చెందిన కొంతమంది దళిత యువకులు పీర్ల పండుగ ఉత్సాహం కమిటీ సభ్యులను కోరారు.మాదిగ కులానికి చెందిన ఇండ్లలోకి పీర్లు రావని,మీ మాదిగ ఇండ్లలోకి మేము రాలేమని బూతు పదాలతో,కులం పేరుతో దూషిస్తూ వివక్ష చూపుతున్నారని గ్రామ పీర్ల పండుగ నిర్వహణ సభ్యులైన బొంగు యాదయ్య, కొత్త సాయిలు, బొంగు నర్సింహ, బొంగుఅర్జున్, బొంగురాజేందర్, బొంగుసత్తయ్య, బొంగుచంద్రయ్య, బొంగుసురేష్,ఈదులకంటి సహదేవ్ల పైన కొంతమంది యువకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కుల మతాలకతీతంగా జరుపుకునే పీర్ల పండుగ పట్ల వివక్ష చూపడం సరికాదని కోతులాపురం గ్రామ మాదిగ యువకులు,పెద్దలు అన్నారు. దీనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

లీకేజీ అవుతున్న కృష్ణావాటర్

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలకేంద్రంలో పది రోజులుగా కృష్ణావాటర్ పైపులైన్ పగిలిపోయి నీరంతా వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మండలకేంద్రంలో శ్రీ పాచీన ఉమామహేశ్వర దేవాలయం,శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్, పెట్రోల్ బంకుల వద్ద కృష్ణావాటర్ పైప్‌లైన్లు పగిలి నీరంతా రోడ్లపై ప్రవహిస్తుంది.తిరిగి అదే మురికి నీరు పైపుల్లోకి వెళ్లి ప్రజలకు సరఫరాయ్యే నీరు కలుషితంగా మారుతుంది. మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సమాచారానిచ్చి పది రోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా మొహర్రం పండుగ



అడ్డగూడూర్ :కులమతాలకు అతీతంగా అడ్డగూడూర్ పట్టణ కేంద్రంలో మొహర్రం పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈఉత్సవాలలో భాగంగా నేడు పీర్లకొట్టం ఆవరణలో డప్పుచప్పుళ్ళతో హాల్వా ఆడి తదనంతరం సవార్లను భక్తిశ్రద్ధలతో అడ్డగూడూర్ పట్టణ యువత కొలిచారు.ఈ కార్యక్రమంలో యువనాయకులు పరమేష్ గూడెపు, బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్,పూజారి సైదులు,గూడెపు నాగరాజు, గూడెపు నరేష్, బాలెంల అవినాష్,పయ్యావుల మహేష్,పెకడపల్లి శివ,పయ్యావుల మత్స్యగిరి, పూజారి నాగరాజు,జావిద్,సజ్జు,నీరటి పరుశరాములు,బండి నరేష్,బండి మహేష్,చుక్క అంజయ్య,సుత్తోజు సోమయ్య,గూడెపు గోపి, జహంగీర్, సత్తెనారి,తదితరులు పాల్గొన్నారు.



బునాదిగాని కాలువ గండిని వెంటనే పూడ్చాలి

నవతెలంగాణ-బీబీనగర్

మూడు రోజుల కింద బునాదిగాని కాలువకు పడిన గండిని వెంటనే పూడ్చాలని కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక నాయకులతో కలిసి కాలువకు గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువకు గండిపడి మూడు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు కాలువ మరమ్మతులు చేపట్టకపోవడం ఏంటని ప్రశ్నించారు.కాలువకు గండిపడి నీరంతా లోతట్టు ప్రాంతాలైన పంటపొలాలకు చేరుతూ లక్ష్మీదేవిగూడెం గ్రామాన్ని ముంచేస్తుందన్నారు.తద్వారా కాలువ నీరు ఇండ్లలోకి ప్రవేశిస్తుందని తెలిపారు.అనంతరం రాఘవపురం గ్రామంలో మొహర్రం పండుగ వేడుకల్లో పాల్గొని గ్రామస్తులకు మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలకృష్ణగౌడ్, గోల్డ్ నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, గండు బసవయ్యయాదవ్, బండారి ఆగమయ్యగౌడ్, గోదశ్రీనివాస్‌గౌడ్, పంజాల వెంకటేశ్‌గౌడ్, పాములపర్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : ఆలేరు మండలపరిధిలోని టంగుటూరు గ్రామంలో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించగా మండల యూత్ కాంగ్రెస్ కమిటీలోకి ప్రధాన కార్యదర్శిగా జూకంటి గణేష్ ని, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా కందుల క్రాంతికుమార్‌ను, గ్రామ యూత్ అధ్యక్షునిగా కళ్లెపునరేశ్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండికుమార్‌ను శనివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో వారికి నియామక పత్రాలు ఆలేరు మండల యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మద్దూరి ఐలయ్య, సీనియర్ నాయకులు బండి శ్రీను,మధుసూదన్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జుకంటి సంపత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివ నాయక్,ముదిగొండ నర్సింహులు,జెన్నె మల్లేశ్, దూసరి అమృతం, నామాల కృష్ణమూర్తి, జుకంటి శ్రీధర్, జుకంటి బాబు, మామిండ్ల భారత్, దూడలా లక్ష్మయ్య,భారత్‌కుమార్, మణికుమార్, కిరణ్, వినయ్, ప్రవీణ్, మహేష్, శివ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ ఆఫీసర్లకు ఘనసన్మానం

ఆలేరురూరల్: గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు శిఖ అరవింద్‌గౌడ్ ఆలేరులోని ఎక్సైజ్ సీఐ దీపిక, ఎస్సైలు మల్లేశ్, నందిని జెండర్ శమికుమార్‌ను మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందారపు మధుగౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బండిరాజుగౌడ్, ముఖ్య సలహాదారులు తోట లోహిత్‌గౌడ్, తెలంగాణగౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బీమగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకరాజుగౌడ్,దయాకర్‌గౌడ్,వెంకటేష్‌గౌడ్, సాగర్‌గౌడ్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చినుకు పడితే చిత్తడే

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలో వరంగల్, హైదరాబాద్ నేషనల్ హైవే జాతీయ రహదారిపై ఇరువైపులా చినుకులు పడితే చాలు చిత్తడిగా మారుతుంది.డ్రయినేజీ నిర్మాణపనులు చేపట్టినప్పటికీ, వర్షం నీరు డ్రయినేజీలోకి వెళ్లేలా పనులు చేస్తున్న సందర్భంలో కాంట్రాక్టర్ దృష్టి సారించకపోవడంతో రోడ్డుకిరువైపులా వర్షం నీరు నిలిచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పట్టణంలోని రైల్వే గేట్ మొదులుకొని శివాలయం వీధి ఎక్స్ ట్రైలర్ వద్ద, ముందు, నూనెమిల్లు రోడ్డు వద్ద,కటికె దుకాణాల ముందు, బస్‌స్టేషన్ వాహనాలు వెళ్లే చౌరస్తా వద్ద,కేఆర్ టాకీస్ రోడ్డు వద్ద వర్షం నీరు నిలిచి ప్రజలకు సమస్యగా మారింది.వెంటనే పురపాలక శాఖ అధికారులు, పాలకవర్గ సభ్యులు రోడ్డు కిరువైపులా ఫుట్పాత్ నిర్మించి, వర్షం నీరు నిల్వకుండా తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గొర్రెలకు నీలి నాలుక నిరోధక టీకాలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జాజిరెడ్డి గ్రామంలో గొర్రెల్లో గొర్రెలకు నీలి నాలుక నిరోధక టీకాలను పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ ఆధ్వర్యంలో టీకాలను వేశారు. 1250 గొర్రెలకు గొర్రెలకు నీలి నాలుక నిరోధక టీకాలు వేశామన్నారు.

24వ రోజు జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టినసమ్మె శనివారంతో 24వ రోజుకు చేరుకుంది. సమ్మెకు సీఐటీయూ, ఏఐటీయూ సంఘాలు సంఘీభావంతెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, ధనియాకుల శ్రీనివాస్, జిల్లా జేఏసీ తన్నీరు వెంకన్న, పెన్‌పహాడ్ మండలం వెంకన్న, మండల అధ్యక్షులు బండారు సైదులు, ప్రసాద్, పవన్, పీటర్,శ్రీను, ప్రవీణ,లింగానాయక్,వెంకన్న, వీరయ్య,అంజయ్య, శేఖర్, సంతోష, నాగమ్మ, భిక్షం,లచ్చయ్య, రంగయ్య,రాములు, బాబు, రాజు, బిల్యా, శంకర్, నాయకులు ,నాగయ్య,సైదులు,తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల :మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సాగర్, కృష్ణానాయక్, రాంబాబు, శంకర్, రవి, రాణి,రాంబాబు, శ్రీను, తిరుపతమ్మ, గోపాల్, మర్రిభిక్షం, వెంకన్న, వెంకులు, వీరమ్మ, నాగేందర్, రాములు,రవి,సురేష్, నాగ, శ్రీను, పూలమ్మ, రాజేశ్వరి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు మోకాళ్లపై నిలబడి వినూత్నరీతిలో నిరసన తెలిపారు. సమ్మెకు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, మండల అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి శేఖర్‌రెడ్డి, గొల్ల సిద్దేశ్వర, మధు, బీరప్ప, వేముల హేమలత, కొమ్ము రేణుక, మాచర్ల రాజయ్య,దేవినర్సింహులు, రాంగళ్ల మల్లేశం, గంధమల్ల ప్రభాకర్, కలకుంట్ల శ్రీను, బొల్లా ప్రభాకర్‌రెడ్డి, జూపల్లి స్వప్న, బాలమ్మ, ఎర్రవల్లి మనెమ్మ, భూపతి మీనమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను రావొద్దనడం సరికాదు

నవతెలంగాణ-చివ్వెంల

విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలు,మీడియా వాళ్ళు రావద్దని విద్యాశాఖ కమిషనర్ దేవసేన డీఓలకు ఆర్డర్ చేయడం సరికాదని, వెంటనే ఈ ఆర్డర్ కాపీని వెనక్కు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని డీఎస్ఓ జిల్లా కార్యదర్శి భాషపంగు సునీల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం మండలంలోని బండమీది చందుపట్లలో ఆయన మాట్లాడారు. విద్యను అందించే బాధ్యత నుండి పాలకులు వైదొలిగే కుట్రలో భాగంగానే ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్య పరుస్తున్నారు. విద్యార్థి సంఘాలు ఉంటే అది సాధ్యం కాదని భావించిన విద్యాశాఖ అధికారులు ఇలాంటి ఆర్డర్లను తీసుకొచ్చి పేద విద్యార్థులకు తీరని నష్టం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించాలని విద్యార్థి సంఘాలు అనేక ఏండ్లుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకోని ప్రభుత్వం విద్యార్థులను విద్యార్థి సంఘాలకు దూరం చేసే కుట్రలో భాగంగా ప్రశ్నించే తత్వాన్ని తుంచి వేసే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థి సంఘాలను, మీడియా ప్రతినిధులను విద్యాలయాల్లోకి రావద్దని ఉత్తర్వులు ఇవ్వడం అంటేనే మాకుమ్మడిగా విద్యారంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టడానికేనని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బచ్చలకూర వెంకటేష్, బచ్చలకూరి శ్రీకాంత్, యాతాకులనరేందర్, యాతాకుల గోపి,యతాకులనవీన్, ఎర్రసందీప్, గ్రామీణ పేదలసంఘం జిల్లా

రూ.లక్ష సబ్సిడీలోన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బెతెస్థ ప్రార్ధన మందిరం ఖాశీంపేటలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ అర్హులు అయినా క్రైస్తవులు, ముస్లిం, సిక్కులు, జైనులు, బౌద్ధులు,పార్శికులకు రాష్ట్రంలోని మైనారిటీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం గా సియం కేసీఆర్ బిసి లకు అందింస్తున్న తరహాలోనే మైనారిటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకానామిక్ సపోర్ట్ క్రింద ఉచితంగా ఒక యూనిట్ ఏర్పాటు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 100శాతం సబ్సిడీతో రూ.లక్ష ఆర్థికసాయం చేస్తుందన్నారు. ఈ స్కీమ్‌కు ఈ నెల 31 నుండి ఆగస్టు 14తేదీ వరకు www.tsobmms.gov.in పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. క్రైస్తవులు బీసీ సీ సర్టిఫికెట్ కలిగిన వారు, లేదా బాప్తిజం సర్టిఫికెట్,ఇన్‌కమ్ సర్టిఫికేట్ (లేదా) రేషన్‌కార్డుతో అప్లై చేసుకోవచ్చన్నారు.

ఆగస్టు ఒకటి నుండి గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకా

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

పశువులకు గాలికుంటు నివారణ ఉచిత టీకా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి వేణుగోపాల్ కోరారు. ఆగస్టు ఒకటి నుండి 30వరకు మండలంలోని అన్ని గ్రామాలు, అవాస ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. మండలంలో మూడుబృందాలుగా వైద్యబృందాలు టీకాలు వేయనున్నట్టు తెలిపారు.

ఇండ్లు ఇచ్చారు.. సమస్యలు మరిచారు...



- ఇండ్లు కురుస్తున్నాయి..సజ్జలు విరిగిపోతున్నాయి
- విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని బిక్యా తండా గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు ఇచ్చారు కాని అక్కడి సమస్యలను మాత్రం ప్రజా ప్రతినిధులు, అధికారులు మరిచారు. బిక్యా తండా గ్రామంలో ప్రభుత్వం సుమారు 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. ఇటీవల లబ్దిదారులకు పంపిణీ చేశారు. కాగా అక్కడ ఇండ్లకు విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం లేక ప్రజలు అల్లాడు తున్నారు. ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల రహదారి వెంట విద్యుత్ పోల్స్ వేయలేదు.. మంచినీటి కోసం పైపులైను వేయలేదు, కరెంట్ మీటర్లను ఏర్పాటు చేయలేదు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఒకే స్తంభానికి విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల లైన్మెన్ విషయం తెలుసుకొని విద్యుత్ వైర్లను కట్ చేయడంతో కాలనీలో విద్యుత్తు లేక ప్రజలు అల్లాడిపోయారు. చీకటిలోనే కాలం వెళ్లదీశారు. మరలా అదే స్తంభానికి విద్యుత్తు వైర్లు వేసి విద్యుత్‌తో జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పుడు అధికారులు వచ్చి కట్ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఇండ్లు వర్షం వస్తే కురుస్తున్నాయని తెలుపుతున్నారు. కొన్ని ఇండ్లకు కిటికీలకు పైన ఏర్పాటు చేసిన సజ్జలు విరిగిపోయాయి. ఇండ్లకు వేసిన రంగులు పోయి శిథిలావస్థకు చేరినట్లుగా కనిపిస్తున్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 3 లక్షల రూపాయలు అప్పులు తీసుకువచ్చి మరమ్మత్తులు చేపడుతున్నామని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో నివసిస్తున్న వారి అవస్థలను పరిగణలోకి తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలి

అశోక్ (డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసి)

డబల్ బెడ్ రూమ్ కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి. ఇంతవరకు స్తంభాలు కూడా వేయలేదు. త్రాగునీటికి కనీసం పైపులు కూడా వేయలేదు. నీటి కోసం అని చాలా దూరం వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

జీపీ కార్మికులపై కక్షసాధింపు విధానం మానుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు శనివారం నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నకిరికంటి నరసయ్య, దోసపాటి విజయ్, ఒగ్గు సత్యమ్మ, యడవెల్లి ఎల్లమ్మ, నకిరికంటి సత్యం, గోపాల్, బాలాజీ, లక్ష్మయ్య, శ్రీను, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కరోనా సమయంలో గ్రామపంచాయతీ కార్మికులు చేసిన సేవలు మరువలేనివి అని సాముల జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు సాముల జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం వారికి అరటి పండ్లు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, మాజీ డిస్ట్రిబ్యూటర్ కొప్పుల కోటిరెడ్డి, మండల అధ్యక్షులు పూనపాటి ముత్తయ్య, ఉపాధ్యక్షులు రామారావు,మండల కార్యదర్శి లింగయ్య, కరీం, కొండలు,బాబు,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన డీఎస్పీని కలిసిన లారీ అసోసియేషన్ నాయకులు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడకు నూతనంగా వచ్చిన డీఎస్పీ ప్రకాష్ యాదవ్, పట్టణ సీఐ రామును కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా కోదాడ అసోసియేషన్ నాలుగు ఎకరాల స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. లారీ యజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. డీఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ లారీ యజమానులకు అనవసరమైన చలానాల విషయంలోగాని, చట్టపరమైన ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, కోదాడ ఉపాధ్యక్షులు కొల్లు ప్రసాద్, విలాస కవి నరసరాజు, దొంగరి శ్రీను, నాగేందర్, రవి, లింగయ్య, కోటిరెడ్డి, నరసింహారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-తుంగతుర్తి

కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలకేంద్రానికి చెందిన రవీంద్రాచారి ఇండ్లు కూలిపోవడంతో కుటుంబసభ్యులను ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, కృష్ణ, సాయికుమార్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంతో పాటు, మండల వ్యాప్తంగా మొహర్రం(పీర్ల) పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసైదుల హారతి కాళ్ల గజ్జల గమ్మతి అంటూ పాటల మధ్య పీర్లను గ్రామాల్లోని వీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య పీర్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచరిక వ్యవస్థ పునరుద్ధరణంగా భావించిన మహమ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుసేన్ ప్రజల్ని చైతన్య వంతులను చేసి ప్రతిఘటించడానికి సిద్ధపడ్డారని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, బిఆర్ఎస్ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్, షేక్ మెహబూబ్ అలి, చాంద్, షఫీ, రఫీ, జానీమియా, సాజిద్, లత్తు, బాజీ, ఉస్మాన్ నాగుల్ మీరా, సైదాబీ, జానీబేగం తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-నాగారం

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరికిషోర్ కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఉన్న ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూరముమని వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం కింద మహిళల పేరు మీద సొంతింటి నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలతో 3 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 1,100 మందికి దళిత బంధు 1000 మందికి బీసీ రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ శాఖలు చేపట్టిన పనులపై ఆయా అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, పీఏసీఎస్ చైర్మెన్లు పాలెపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యారాల రామ్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంజయ్యగౌడ్, తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో జీ.శోభారాణి, వివిధ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పనిగిరి గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్య కల్లెట్లపల్లి సోమక్క, డి కొత్తపల్లి గ్రామానికి చెందిన సర్పంచి యానాల నరసింహారెడ్డి తండ్రి రవీంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, వడ్డే పరశురాములు, ఈదుల కిరణ్, నాతి మహేష్, జంపాల రాజు, చిల్లర చంద్రమౌళి, గట్టు వెంకటనారాయణ, తీగుల్ల శ్రీనివాస్, చిలుకూరి చిరంజీవి, తీగుళ్ల యాదగిరి పాల్గొన్నారు.

ఆగస్టు రెండో తేదీ నుండి గడపగడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-సూర్యాపేట

ఆగస్టు రెండవ తేదీ నుండి నియోజకవర్గంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపడ్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక జేవంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టుతూ 90 రోజుల పాటు నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయితగోని సైదులు ఆధ్వర్యంలో ఇరుగు సంజీవ, కల్వగిరి రాంబాబులను ఆయన పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో షఫీఉల్లా, గట్టు శ్రీను,ముదిరెడ్డి రమణారెడ్డి, రవినాయక్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు గౌడ్, ఫారుక్, ధర్మ స్వామినాయుడు పాల్గొన్నారు.



పాఠశాలలోకి విద్యార్థిసంఘాలను రావొద్దనడం ప్రభుత్వానికి తగదు

నవతెలంగాణ-దేవరకొండ

విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలు, మీడియా రావద్దని విద్యాశాఖ కమిషనర్ దేవసేన డీఈవోలకు ఆర్డర్ చేయడం సరైంది కాదని, వెంటనే ఆర్డర్ కాపీని వెనక్కు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులను విద్యార్థి సంఘాలకు దూరం చేసే కుట్రలో భాగంగా ప్రశ్నించే తత్వాన్ని తుంచి వేసే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థి సంఘాలను, మీడియా ప్రతినిధులను విద్యాలయాల్లోకి రావద్దని ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సూరిగి వినయ్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ పులుల దినోత్సవంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొని మొక్కను నాటారు. అనంతరం అటవీశాఖ అధికారులు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుబతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణరెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి,జువాజీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్, టౌన్ ప్రధాన కార్యదర్శి భూషరాజుల కృష్ణయ్య, బీసీ టౌన్ అధ్యక్షులు, ఊర శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు, యానంచంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-చింతపల్లి

తెలంగాణ ప్రభుత్వ అదేశాలను అనుసరించి గౌరవా జిల్లా కలెక్టర్ నల్లగొండ వారి ఆదేశాలమేరకు, తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో శనివారం చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల గ్రామపంచాయతీ ఆవరణంలో మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా సగర సంగం అధ్యక్షులు లక్ష్మణ్ సాగర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డులను కలిగి ఉండాలని లేబర్ కార్డు లేని వారు తప్పనిసరిగా లేబర్ కార్డును పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకల్లో గుత్తా అమిత్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలోని పాత బస్తీలో శనివారం మొహర్రం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బడే నాల్ సాబ్, చోటా నాల్ సాబ్, సవారీలను ఊరేగింపు కార్యక్రమములో ముఖ్య అతిథిగా గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమములో ముస్లిం మైనారిటీ నాయకులు హన్ను, కుశ్రో , ముస్లిం సోదరులు,ఆర్య వైశ్య సంఘం జిల్లా సంఘం,అధ్యక్ష్యులు వనమా వెంకటేశ్వర్లు,అయితగని స్వామి గౌడ్ , నాగులవంచ వెంకటేశ్వర రావు,కంచరకుంట్ల గోపాల్ రెడ్డి,శ్రీరామదాసు హరి కృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదం...ట్రాఫిక్‌కు అంతరాయం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అతివేగంతో వెళ్తున్న రెండూ లారీలు వెనుక నుంచి ఒకదానికొకటి ఢీకొన్న సంఘటన నాగార్జునసాగర్‌లో చోటుచేసుకుంది. నాగార్జునసాగర్‌లోని దయ్యాల గండి మూలమలుపు వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఒక లారీ మరో లారికి వెనకనుండి ఢీ కొట్టడంతో లారీలు అతివేగంతో రెండూ లారీలు వెనుక నుంచి ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీనితో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం తెల్లవారు జామున గ్రానైట్ లోడుతో ఆంధ్రా నుంచి ఒకదాని వెనకాల ఒకటి హైదరాబాద్ వైపు వెళుతున్న రెండు లారీలు దయ్యాల గండి మూలమలుపు వద్ద ముందుగా వెళుతున్న లారీని వెనక లారీ ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా మాచర్లవైపు వెళుతున్న ప్రయివేట్ ట్రావెల్ బస్సు ఎదురుగా రావటంతో ఎదురుగా ఉన్న లారీని వెనకనుండి బలంగా ఢీకొనడంతో లారీ కుడి పక్క భాగం పూర్తిగా దెబ్బతింది. రెండు లారీలు ఒకదానికొకటి ఇరుక్కుపోయి రోడ్డుకు అడ్డంగా ఆగిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై గంటల తరబడి వాహనాలు కిలోమీటర్ల మేర భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా సూర్యా పేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హేమంత్ కేశవ్ పాటిల్‌ను కొమరం భీం అసిఫా బాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ చేసిన ప్రభుత్వం తిరిగి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ చేసిన సందర్భంగా శనివారం అయన జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-చండూరు

గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని 24వ రోజు సమ్మెలో భాగంగా కండ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదాల వెంకటేష్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చండూరు అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, మల్లయ్య, బొమ్మ బోయిన పుష్పలత, దోటి సునిత, ఏడుకొండలు, మరియమ్మ, పరమేష్, వెంకన్న, సైదులు, గడ్డం భిక్షం, దోటి సుజాత, నర్సయ్య, అంజయ్య, సైదులు, లచ్చయ్య, చంద్రయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికులు అర్హులైన వారందరికీ సహాయ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించి వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రోజున 24 వ రోజు కొనసాగింది. గ్రామపంచాయతీ ఆరో వార్డు నెంబరు చేపూరి పద్మ రాజు సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్, జిల్లా కన్వీనర్ కొండ వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.నరసింహ, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు మంద ఎల్లయ్య, సీఐటీయూ నాయకులు ఎండీ. గౌసుద్దీన్, శివ, శంకరప్ప, సామ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో శనివారం 24వ రోజు సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గొర్రె పొడేలుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, అమ్రాబాద్ సునీత, ఒంపు ముత్తమ్మ, ఐతపాక పద్మ, జిల్లా అమృత, పూలే అంజమ్మ, సిల్వేరు వెంకటయ్య, నల్లవెల్లి యాదయ్య, గుండెపూరి నరసింహ, కొమ్ము శివాజీ, తదితరులు, పాల్గొన్నారు.

కేతెపల్లి : ప్రభుత్వం ఇప్పుడు వచ్చే 8500 వేతనం తోటి జీవనం



సాగించలేము, పెరిగిన ధరలకు ఈ వేతనం ఏమిటికీ సరిపోదు, మేము గడ్డి తిని బతకాల్సిందే అని వరిగడ్డి నోట్లో పెట్టుకుని గ్రామపంచాయతీ కార్మికులు కేతపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శనివారం 24 రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య, కార్యదర్శి జీ.ఆశీర్వాదం, మాందాసు సైదులు, శోభ, కార్మికులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ శనివారం గుండు చేయించుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. జీపీ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ లింగయ్య, మహంకాళి బాలమ్మ, మహంకాళి మల్లమ్మ, స్వామి, రాములు, సులోచన, నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవంతో జీవించేలా కృషి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవులు ఆత్మగౌరవంతో జీవించేలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో పోలీస్ ఆడిటోరియంలో నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్త్రీల ఉజ్జీవ సదస్సును ఘనంగా నిర్వహించారు. హైదరాబాదు నుండి వచ్చిన న్యూ బ్లోసమ్ మినిస్ట్రీస్ ఫౌండర్ డాక్టర్ తెరిసా పాల్, పాల్గొని దైవ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, నల్గొండ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ఐజాక్ రామ్, ప్రధాన కార్యదర్శి ఎన్.కన్నా డేవిడ్, కోశాధికారి జానుబాబు, గౌరవ అధ్యక్షులు కే.మోజెస్, గౌరవ సలహాదారులు ఎస్.లాజరస్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్ కుమార్, సమర్పన్ కుమార్, జయచందు, దాదాపు 700 మంది స్త్రీలు పాల్గొన్నారు.


రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

అర్హత కలిగిన రైతులందరూ రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన రైతు బీమా నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 190 మంది రైతు బీమాకు అర్హత కలిగిన వారు ఉన్నారని తెలిపారు.18 నుండి 59 సంవత్సరాలలోపు ఉండి వ్యవసాయ పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో జిల్లాలోని అనేక మంది రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోకపోవడంతో మరణించిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతులు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగల యాదమ్మ శ్రీనివాస్, నాయకులు చింతరెడ్డి రవీందర్‌రెడ్డి, చిమట ఎర్రయ్య, బంటు మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

కుటుంబకలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ కేంద్రంలోని గణపతి లాడ్జిలో శనివారం మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర నుండి మూడున్నర గంటల మధ్య హైదరాబాద్‌కు చెందిన ఫిలిం డైరెక్టర్ నల్ల అజయ్ కుమార్(26) కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది లాడ్జిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై రవి తెలిపారు.

పల్లె దవాఖానలో రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలోని మెల్లవాయి గ్రామ పల్లె దవాఖానలో శనివారం టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సైదులు రికార్డులను పరిశీలించారు. రికార్డుల నమోదులోఎలాంటి తప్పులు, పొరపాటు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో టీ బీ వ్యాధికి వైద్యం పొందుతున్న వారి గృహాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీహెచ్ఏ శ్రీనివాస్, ఏఎన్ఎం రమాదేవి, రేణుక, ఆశా కార్యకర్త యశోద పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మండలం, రుప్లా తండా గ్రామ పంచాయితీ(పరిధి) హర్జ తండాలో గ్రామ గిరిజనులు ఏర్పాటు చేసిన తీజ్ పండుగ వేడుకలకు నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి గిరిజన సంప్రదాయల ప్రకారంగా, గిరిజన నాయకులతో, యువతులతో, కలిసి తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్)మండల యం.పి.పి భగవాన్ నాయక్, మాజీ జడ్పీటిసి ధనవత్ దన్ సింగ్ నాయక్, మాటూరు సర్పంచ్ లలిత పాండు నాయక్,కిట్టు నాయక్, బి.ఆర్.యస్ యువ నాయకులు ధనవత్ రవి నాయక్,గిరిజన నాయకులు,యువతులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌కు పూర్తిస్థాయి అధికారాలు కల్పించాలని వినతి

నవతెలంగాణ-చండూరు

క్రాంతి ఫార్మా రద్దుకు సహకరించాలని, నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల మండలంలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌కు పూర్తిస్థాయి అధికారులను కల్పించాలని మండల బీఆర్ఎస్ నాయకులు ఇడం కైలాసం, బిమగాని మహేష్ లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిని శనివారం హైదరబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనితో పాటు మండలంలో ప్రధాన సమస్యలైన ధర్మ తండాలో విద్యుత్ మరమ్మతులు చేపట్టాలని, గట్టుప్పల మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం మరో 100 కేవి ట్రాన్స్ఫార్మర్, 50 విద్యుత్ స్తంబాలు వైర్లతో మంజూరు చేయాలని మంత్రిని కోరారని తెలిపారు. గట్టుప్పలలో సర్వే నెంబర్ 32లో ఏర్పాటుచేస్తున్న ఫార్మా కంపెనీని రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలను మంత్రికి వివరించి ఫార్మా రద్దకు సహకరించాలని కోరడం జరిగిందన్నారు. వీటిపై మంత్రి సానుకులంగా స్పందించి ఆయా విభాగాల ఉన్నతాధికారులతో మాట్లాడారని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో 20 వార్డు కౌన్సిలర్ భర్త, కాంగ్రెస్ నాయకులు పచ్చాల జగన్మోహన్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. జగన్మోహన్‌కు అనిల్‌కుమార్‌రెడ్డి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీర్ల

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని రామలింగంపల్లి గ్రామా సర్పంచ్ యంజాల కల భర్త ఇటీవల గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య శనివారం మృతుని ఇంటికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు మల్లేశం,ఎంపీటీసీ హేమంత్‌రెడ్డి, సుధీర్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్‌జిల్లాకార్యదర్శిగా న్నపొచయ్య

నవతెలంగాణ-రాజపేట

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రఘునాథపురం గ్రామానికి చెందిన చల్లూరి చిన్న పోచయ్యను నియమిస్తూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్లాయిహరిప్రసాద్ శనివారం నియామకపత్రాన్ని అందజేశారు.ఆయన సందర్భంగా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి,తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారిప్రీతంకు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బుడిగె పెంటయ్యగౌడ్, మహేందర్‌గౌడ్, వీరేశం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పురాతనవేదాల్లో ధర్మం న్యాయం దాగుంది

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మానవ మనుగడకు ముందే వేద ధర్మశాస్త్రాలు ఉన్నాయని, వాటిని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో చట్టాలు న్యాయ విధానం అమల్లోకి వచ్చాయని సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ పి.శ్రీవాణిశరత్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయాన్ని జడ్జి దంపతులు విచ్చేసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత మనిషి జీవన విధానం సక్రమమార్గంలో నడుచుకునేందుకు దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకస్వాములు వేదాంత రంగాచారి పూర్ణకుంభంతో జడ్జి దంపతులకు స్వాగతం పలికారు.తదుపరి అర్చన తర్వాత తీర్థప్రసాదాలు అందించి పట్టువస్త్రాలతో వారికి వేద ఆశీర్వచనం చేశారు.జడ్జి దంపతులు ఇంతటి పురాతన ఆలయాన్ని దర్శించడం ఎంతో సంతోషంగా ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఎస్ఐ వెంకట్‌రెడ్డి తమ సిబ్బందితో జడ్జి దంతులకు స్వాగతం పలికారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రమాదవశాత్తే కాలకృత్యాల కోసం వెళ్లి కాలుజారి వ్యక్తి మృతి సంఘటన గ్రామం శివారులో గల కుంటలో చోటుచేసుకుంది.ఎస్సై అంజిరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం... జాజిరెడ్డిగూడెం గ్రామం చెందినపగిడిమర్రిరాజు (45) కాలకృత్యాల కోసం కుంట వద్దకు వెళ్లి కాలు జారిపడి మృతి చెందాడు.అతనికి ఈతరగకపోవడం ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని కుటుంబీకులు భావిస్తున్నారు.అతని భార్య ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి తరలించారు.మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

9 ఏండ్ల పాలనలో దళితులకు ప్రభుత్వ పట్టా లేదు

నవతెలంగాణ-నకిరేకల్

తొమ్మిదేళ్ళ కేసీఆర్ పాలనలో ప్రభుత్వ భూములపై సేధ్యం చేస్తున్న దళితులకు ఏ ఒక్కచోట ప్రభుత్వ పట్టా ఇవ్వలేదని ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్‌లో బొప్పని పద్మారావు అధ్యక్షతన దళితుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 2,500 దళిత కుటుంబాలకు రూ. 10లక్షల సహకారం చేస్తామని చెప్పిన ప్రభుత్వం నియోజకవర్గంలో కేవలం 150 కుటుంబాలకు మాత్రమే ఇచ్చారన్నారు. దళిత కుటుంబాలకు 3 ఎకరాల భూమి అనిచెప్పి కనీసం ప్రభుత్వ భూములలో సేధ్యం చేస్తున్న ఏ ఒక్క రైతుకు కూడా 9 ఏళ్ల కాలంలో ప్రభుత్వ పట్టాలు ఇవ్వలేదన్నారు. గృహలక్ష్మి పథకంలో ఇంటి స్థలం ఉన్న అందరికి గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిట్టిమళ్ళ శ్రవణకుమార్ యోధ, చింతపల్లి నాగయ్య, పెరుమాళ్ళ నగేష్, తూముల రాజేశ్, జిల్లా సంపత్, బూరుగుల భిక్షం, ఏరు యాదయ్య, ఏరు రామలింగయ్య, మహేశ్వరం ఆంజనేయులు, గాజుల ప్రభాకర్, గోలి సైదులు, బొప్పని అశోక్, ఇట్టమళ్ళ యాదయ్య పాల్గొన్నారు.

తాటికల్‌లో కాంగ్రెస్ ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామంలో టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ సమావేశంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, సిరికొండ రాజేష్, చనగాని సుధాకర్, కాడంగి జాన్ రాజు , పూలగాని వీరయ్య , లింగయ్య , పూలగాని బిక్షం , ముచ్చపోతుల రాజు , పర్షగాని జానయ్య , పర్షగాని వెంకటేశం , కాడంగి రాములు , ముచ్చపోతుల మల్లయ్య , పూలగాని రాములు , ముత్తయ్య , ముచ్చపోతుల సైదులు ,



పూలగాని కొండయ్య , అంజయ్య పాల్గొన్నారు.

బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపి శేపూరి రవీందర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కుమార్‌ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా శనివారం ఆయనకు బీజేపీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ కుమార్ బీజేపీ జాతయ ప్రధాన కార్యదర్శి కావడంతో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 20న మృతి చెందిన ఏశాల నారాయణ కర్మకాండలకు పద్మశాలి దాతల నుండి సేకరించిన 17వేల రూపాయల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ కన్వీనర్ భావండ్ల పాండు, అధ్యక్షులు నామిని సోమయ్య, జిల్లా బిక్షం, రామప్రసాద్, కెమ వెంకటేశ్వర్లు, జిల్లా రాంబాబు, చిలుకూరి బాలు, నామని సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండల కేంద్రానికి చెందిన భువనగిరి రేణుక అనారోగ్య కారణంగా సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2.50 లక్షలు ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్ తల్లి మేఘమాల ఇటీవల మరణించారు ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబీకులను పరామర్శించారు. అదేవిధంగా కాసర్లపహాడ్ గ్రామంలో మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేముల గణేష్ మాతృమూర్తి భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్,ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఎం.ఉపేందర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-మర్రిగూడ

మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని,పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడతామని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం మర్రిగూడ లో జరిగిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో నిరవదిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. అధ్యక్షులుగా పోలోజు శివశంకరాచారి, ఉపాధ్యక్షులుగా ఎస్.వర ప్రసాద్,టి. పనీందర్, ప్రధాన కార్యదర్శి గా మిడిదోడ్డి వెంకటయ్య,సహయ కార్యదర్శి గా వరుణ్,ఎం శివకృష్ణ,కోశాధికారి గా నల్లపు నాగరాజు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్లం పాండురంగారావు,మిషన్ భగీరథ కార్మికులు మల్లేష్, సాయి, శివ కృష్ణ,శ్రీను,శ్రీకాంత్,నవీన్,వరప్రసాద్,కొర్ర బాలు, కిరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వేడుకలతో సమస్యలు దూరం

నవతెలంగాణ-కోదాడరూరల్

సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జూలై నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కోదాడ సంఘ కార్యాలయంలో వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వై.లక్ష్మీ నరసయ్య, జిల్లా సెక్రటరీ విద్యాసాగర్‌రావు, హమీద్ ఖాన్, చిగురుపాటి వరప్రసాద్రావు, ఎం.వెంకటేశ్వరరావు, శోభారాణి, భ్రమరాంబ, పందిరి రఘు, అక్కిరాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలు

నవతెలంగాణ-నాగారం

మతసామరస్యనికి ప్రతీక అయిన మొహరం పండుగ వేడుకలను మండలంలో ప్రజలు శనివారం ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఆయా గ్రామాలలోని ప్రజలు పీర్ల కొట్టాల వద్ద నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని ఇడికుడ గ్రామంలో శనివారం నిర్వహించిన పెద్ద సరగత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కల్లుగీత(గౌడ)కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు రవికుమార్ కు దట్టి కట్టి పగడి సవార్లతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్బోర్డు మాజీ డైరెక్టర్ ఘని, మాజీ సర్పంచ్ పంతంగి వీరయ్య, పరమేష్, గిరి, రజాక్, సత్తార్, ఖాదర్, అలీ,ఆరిఫ్, జహంగీర్, గౌస్ బాబా, ఫయాజ్,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్:మొహర్రం పురస్కరించుకొని చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం స్థానిక 11 వ వార్డ్ కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మ జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈపండుగ గోధుమగడ్డ జలంధర్ రెడ్డి వంశం పూర్వీకుల నుండి రడహుస్సేన్ సవార్ ను వారి సోదరుడు గోధుమగడ్డ మల్ల రెడ్డి ఎత్తుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోతి వెంకటరెడ్డి, జ్యోతి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గోధుమగడ్డ మల్ల రెడ్డి, కోతి కృష్ణారెడ్డి, ఎండి. అన్వర్,ఎస్. కె ముక్రం, ఎస్.కె బషీర్ ,ఎస్ కె. అక్రం,గుంటోజు సంతోష్ చారి, సత్యనారాయణ, జి.రాజు, ఏ. సందీప్, ఎస్. నాగరజు,ఎం. డి అప్సర్ మరియు ముజవారిలు , తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-నకిరేకల్

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శనివారం చందుపట్ల గ్రామలోని పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం తిరుగుప్రయాణంలో మారుతీనగర్ లోని నిర్మాణంలో ఉన్న ఆంజనేయుడి దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులతో మాట్లాడి రూ.50వేల విరాళం అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ నర్సింగ్ వెంకటేశం, రంగారెడ్డి, కొప్పు సత్తయ్య, మాజీ సర్పంచ్ వెంకన్న, పాలెం వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు, కందికంటి నాగబాబు, విద్యార్థి నాయకుడు సంపత్, నర్సింగ్ లక్ష్మణ్, నర్సింగ్ సతీష్, పుట్ట సతీష్, మారుతీ నగర్ వాసులు మొర్సు సైదులు, దొరపల్లి మధు, సంద్ర నగేష్, సంద్ర జానీ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల అభివృద్ధికి సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరి ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల కతితంగా అభివృద్ధి కోసం చేయిచేయి కలిపి కృషిచేసి తిరుమలగిరి మండలాన్ని జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు.దళిత బంధు పథకం ద్వారా ఆర్థికంగా వెనుక పడ్డ దళితులకు చేయూతనిచ్చేందుకే సీఎం కేసీఆర్ తిరుమలగిరి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి అర్హులైన వారందరికీ నిధులను మంజూరు చేశారని తెలిపారు. అలాగే బీసీ బందు పథకం కింద నియోజకవర్గానికి 1000 మందిని ఎంపిక చేశామని చెప్పారు. అలాగే దళిత బంధు పథకం లోభాగంగా 1100 మంది లబ్దిదారులను గుర్తించామన్నారు.

సమావేశానికి హాజరుకాని అధికారులు .. మండిపడ్డ ఎమ్మెల్యే

ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల కోసం నిర్వహించే మండలసభకు బాధ్యతగా అధికారులు హాజరు కాకుండా పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే మండిపడ్డారు.సమావేశానికి హాజరుకాని తహసీల్దార్ రమణారెడ్డి,ఎంఈఓ శాంతయ్య, వెటర్నరీ డాక్టర్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని జలాల్పురం వైద్య ఆరోగ్యశాఖ సబ్ సెంటర్ ఆవరణ పశువుల పాకగా మారిందని, దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపించడంతోపాటు అపరిశుభ్రంగా ఉందని రాఘవాపురం సర్పంచ్ ధరావత్ మహేష్ తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని తిరుమలగిరి ఎస్సై ప్రసాద్‌ను ఆదేశించారు.అనంతారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ దూపటి ఆంజలి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, ఎంపీడీవో ఉమేష్ చారి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ మారయ్య పాల్గొన్నారు.